# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 12

మంగళవారం, 22 అక్టోబర్, 2024




## మూసీపై సీఎంది పూటకోమాట



**హైదరాబాద్:** మూ సీ నది ప్రక్షాళనపై ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూటకోమాట మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధి కోసం రూ. 1.50 లక్షల కోట్ల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జూలై 20న సీఎం ప్రకటించారని -2వ పేజీలో

## పవన్‌కు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు నోటీసులు



**హైదరాబాద్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు నోటీసులు జారీ చేసింది. తిరుమల లడ్డూ విషయంలో పవన్ వ్యాఖ్యలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, సాంకేతిక ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు చేశారని పిటిషనర్ రామారావు సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో పాటు అయోధ్యకు పంపిన లడ్డూల్లో కల్తీ నెయ్యి వాడినట్లు పవన్ వ్యాఖ్యలు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొడితే వదిలిపెట్టేది లేదు

- ప్రార్థనా మందిరాలపై దాడులతో ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రజలు సంయమనంతో వ్యవహరించాలి.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవు
- పోలీసులు గౌరవంగా ఉండాలి.. ఒకరి దగ్గర చేయిచాపే పరిస్థితి వద్దు
- పోలీస్ అమరుల కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటన
- వీర మరణం పొందిన పోలీసుల కుటుంబాలకు భారీగా పరిహారం




**హైదరాబాద్:** కొందరు ఉన్మాదం, భావోద్వేగంతో మందిరాలు, మజీద్‌లపై దాడులు చేస్తూ.. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ గుడి సంఘటన సహా ఇటీవల జరిగిన మరికొన్ని ఘటనలు ఆందోళనకరమని పేర్కొన్నారు. నేరాలకు పాల్పడినవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా సమాజానికి చెడు చేసేవారి విషయంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని.. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని స్పష్టం చేశారు. తెలంగాణ సమాజం ఎంతో తెలివైనదని, మత విద్వేషాలను అరికట్టడంలో ప్రజలు ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరిస్తున్నారని చెప్పారు. 'పోలీస్ అమరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే)'సందర్భంగా సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి - మిగతా 2వ పేజీలో

## 'పోలీసు స్కూల్'కు శంకుస్థాపన

- హైదరాబాద్ శివార్లలోని మంచిరేవులలో 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్' ఏర్పాటు
- పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం: సీఎం



## చంగ్ ఏ చంగ్ కళతో సియోల్‌కే అందం!

- పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా రవాణా కోసం ఫ్లైఓవర్
- ఆపై నది పునరుద్ధరణ.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి
- చంగ్ ఏ చంగ్-మూసీకి ఎన్నో భిన్నత్వాలు
- హైదరాబాద్‌లో మూసీ 55 కి.మీ. మేర ప్రవాహం
- చంగ్ ఏ చంగ్ సియోల్‌లో 11 కిలోమీటర్ల మేరే
- వెడల్పూ 30 మీటర్లు... కొన్నిచోట్ల అంతకన్నా తక్కువే
- అభివృద్ధి చేయడంతో పర్యాటక ప్రాంతంగా మారిన వైనం

2లో



## మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర

- పథకం ప్రకారమే ఆలయాలపై దాడులు
- కేసులు ఎన్ఐఏకు అప్పగించాలి
- గవర్నర్ జిష్ణుదేవ్‌కు బీజేపీ ప్రతినిధుల విజ్ఞప్తి
- సమగ్ర విచారణకు డీజీపీ జితేందర్‌కు వినతి
- నిఘా వ్యవస్థ పూర్తి విఫలం: ఈటల
- స్లీపర్‌సెల్స్ కుట్ర ఛేదించాలి: రఘునందన్
- లాఠీచార్జి అమానుషం: రాజాసింగ్

2లో

**అక్రమ కేసులు: వీహెచ్‌పీ**

# గ్రూప్-1 మెయిన్స్‌కు 72.4% హాజరు




- ప్రశాంతంగా ప్రారంభమైన పరీక్షలు
- మొత్తం అభ్యర్థులు 31,383 మంది..
- తొలి పరీక్షకు హాజరైనది 22,744 మంది
- ఆందోళనల నేపథ్యంలో 46 కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత
- తొలి రోజున జనరల్ ఇంగ్లీష్ పేపర్.. మధ్యస్థంగా ఉందన్న అభ్యర్థులు
- ఏకాగ్రతతో పరీక్షలు రాయాలన్న సీఎం

**హైదరాబాద్:** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వరుసగా వారం పాటు జరిగే ఈ పరీక్షల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జనరల్ ఇంగ్లిష్ (క్వాలిఫయింగ్ టెస్ట్) పరీక్ష జరిగింది. అభ్యర్థులు, నిరుద్యోగుల ఆందోళనల నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని 46 పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి - మిగతా 2వ పేజీలో



## జీఓ 29పై న్యాయ పోరాటం: కేటీఆర్

- సుప్రీంలో కేసు తేలేవరకు విద్యార్థులకు అండగా ఉంటాం
- తెలంగాణేతరులకు పెద్ద ఎత్తున ప్రయోజనాలు కల్పించేలా కుట్ర

2లో



## గ్రూప్-1 వాయిదాకు సుప్రీం నిరాకరణ..

- పరీక్షల వాయిదా, జీవో 29 రద్దు పిటిషన్‌పై జోక్యం చేసుకోం
- పిటిషనర్లకు తేల్చిచెప్పిన సర్వోన్నత న్యాయస్థానం.. ఫలితాలకు ముందే విచారణ పూర్తికి హైకోర్టుకు ఆదేశం



## బీసీ బిడ్డగా భరోసా ఇస్తున్నా

- జీవో 29తో రిజర్వ్‌డ్ అభ్యర్థులకు అన్యాయం జరగదు
- ప్రశాంతంగా పరీక్ష రాసుకోండి- పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

**హైదరాబాద్, నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 21:** గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిలుపుదలకు సుప్రీంకోర్టు నిరాకరించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ యువతకు ఉన్నత ఉద్యోగాలు ఇవ్వాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను హైకోర్టు, సుప్రీంకోర్టు సమర్థించాయన్నారు. ఇక ఎలాంటి ఆందోళన, ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసుకోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. 13 ఏళ్ల తర్వాత వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవో 29 వల్ల రిజర్వుడు క్యాటగిరీ - మిగతా 2వ పేజీలో



## గ్రూప్ -1 పరీక్ష ముందుకు పడదు.. రేవంత్ సర్కార్ పై తీన్మార్ వ్యాఖ్యలు

**హైదరాబాద్:** జీవో 29 వివాదం వేళ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం రాజ్ భవన్ లో బీసీ సంఘం ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో అన్ని పార్టీల్లోని అన్ని బీసీ సంఘాల నాయకులు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. అనంతరం - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 22 అక్టోబర్, 2024

# మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర

**హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, అక్టోబరు 21:** రాష్ట్రంలో పథకం ప్రకారం దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని.. జాతి వ్యతిరేక శక్తులు మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్ర పన్నాయంటూ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు బీజేపీ ఫిర్యాదు చేసింది. ఆలయాలపై వరుస దాడుల కేసుల దర్యాప్తును ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ)కు అప్పగించాలని డీజీపీని ఆదేశించాలని కోరింది. ఈ మేరకు సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎం.రఘునందన్ రావు, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాల్వాయి హరీశ్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి తదితరులు వినతిపత్రం అందజేశారు. ముత్యాలమ్మ గుడిపై జరిగిన దాడి ఘటనతో పాటు జాతి వ్యతిరేక కార్యక్రమాలపై ఒక హోటల్‌లో శిక్షణ పొందిన వారిపై సమగ్ర నివేదిక తెప్పించుకోవాలని వారు గవర్నర్‌ను కోరారు. ముత్యాలమ్మ గుడిపై దాడికి నిరసనగా శాంతియుత ర్యాలీ చేపట్టిన హిందూ యువతపై అక్రమ కేసులు పెట్టారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటు డీజీపీ జితేందర్‌ను కూడా బీజేపీ ప్రతినిధుల బృందం కలిసింది. ఆలయాలపై జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరింది. పలు కేసుల్లో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి దాడికి పాల్పడ్డవారికి మతిస్థిమితం లేదంటూ ముందే ప్రకటించడం ద్వారా హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని స్పష్టం చేసింది. రాష్ట్రంలో నిఘా వ్యవస్థ విఫలమైందని ఈటల ఆరోపించారు. హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఆలయాల మీద బయట నుంచి వచ్చిన కొంతమంది దుర్మార్గులు దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ కలసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'ముత్యాలమ్మ గుడి మీద దాడి చేసిన వ్యక్తులు పక్కనే ఉన్న హోటల్లో శిక్షణ పొందారు. దాడి చేసిన వ్యక్తిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే మతిస్థిమితం లేని వాడంటున్నారు. హైదరాబాద్‌లో ఇట్లాంటి 15 బృందాలు శిక్షణ పొంది హిందూ మనోభావాలు దెబ్బకొట్టే దుర్మార్గ కుట్ర చేస్తున్నాయి. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే ప్రయత్నం జరుగుతుందని తెలిసినా ప్రభుత్వం కళ్లు తెరవడం లేదు. లుంబినీపార్క్, గోకుల్ చాట్ వద్ద పేలుళ్ల ఘటనలను ఇంకా మర్చిపోలేదు. మళ్లీ అలాంటి కుట్రకు ఈ దుర్మార్గులు తెరలేపే అవకాశముందని గవర్నర్‌కు తెలియజేశాం' అని ఈటల వివరించారు. 3 నెలల్లో 15 ఆలయాలపై దాడులు జరిగాయని, వీటిపై సమగ్ర విచారణకు ఆదేశించాలని డీజీపీని కోరినట్లు రఘునందన్‌రావు తెలిపారు. వ్యక్తిత్వ వికాస శిక్షణ పేరిట సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు స్లీపర్‌సెల్స్ కుట్ర పన్నాయని, దీన్ని ఛేదించాలని డీజీపీని కోరినట్లు చెప్పారు. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాలపై దాడుల ఘటనలు పునరావృతమైతే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ముత్యాలమ్మ గుడి వద్ద హిందూ కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయడమే కాకుండా, వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. దీని దృష్ట్యా అడ్వకేట్లతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను కోరారు.

**గవర్నర్‌కు వీహెచ్‌పీ ఫిర్యాదు..** ముత్యాలమ్మ ఆలయం వద్ద శాంతియుత ఆందోళన చేసిన హిందూ యువకులపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని గవర్నర్‌కు వీహెచ్‌పీ ఫిర్యాదు చేసింది. ఆ అక్రమ కేసులను ఎత్తివేసేందుకు ఆదేశాలివ్వాలని, లాఠీచార్జ్ చేసిన పోలీసు అధికారులపై చర్యలకు ఆదేశించాలని కోరింది. ఈ మేరకు వీహెచ్‌పీ ప్రతినిధులు రామరాజు, సునీతారామ్మోహన్‌రెడ్డి, పగుడాకుల బాలస్వామి తదితరులు గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు.

# 'పోలీసు స్కూల్'కు శంకుస్థాపన



**రంగారెడ్డి జిల్లా:** పోలీసు సిబ్బంది పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'ను ఏర్పాటు చేసింది. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో మంత్రి శ్రీధర్‌బాబుతో కలసి ఈ 'పోలీస్ స్కూల్'కు శంకుస్థాపన చేశారు. పోలీసు వ్యవస్థలో కొత్త అధ్యాయానికి దీనితో తెరతీసినట్టు సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక "యూనిఫాం సర్వీ సులవారి కుటుంబ సభ్యుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. అందులో భాగంగానే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన చేశాం. ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో గత ప్రభుత్వం పోలీసులను వారి పార్టీ శ్రేయస్సు కోసం ఉపయోగిస్తే.. మా ప్రభుత్వం మాత్రం పోలీసు కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం పనిచే స్తోంది.." అని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశామని.. కులమతాలకు అతీతంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పదేళ్లలో పోలీసులకు ఏమీ చేయలేదని విమర్శించారు. కాగా.. పోలీసు కుటుంబ సభ్యులకు స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని.. ఇవి కేంద్రీయ విద్యాలయాలకు దీటుగా విద్యను అందిస్తాయని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పారు. కేంద్రీయ విద్యాలయాల్లో మాదిరిగా.. పోలీస్ స్కూళ్లలోనూ ఇతర విద్యార్థులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

### యూనిఫాం సర్వీసుల సిబ్బంది అందరికీ..

పోలీస్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందితోపాటు ఇతర యూనిఫాం సర్వీసులైన అగ్నిమాపక, ఎక్సైజ్, ఎస్పీఎఫ్, జైళ్లశాఖ సిబ్బంది పిల్లలకు విద్య అందించేందుకు 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'ను ఏర్పాటు చేస్తూ.. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# మత విద్వేషాలను రెచ్చగొడితే వదిలిపెట్టేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీసు అమరుల స్మారకం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఉద్దేశించి మాట్లాడారు. "ప్రజల భద్రత కోసం ఉగ్రవాదులు, మావోయిస్టుల చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకం. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారు. అయితే ఏ చిన్న తప్పు జరిగినా ప్రభుత్వం, పోలీసుల ప్రతిష్ట పోతుంది. అలాంటి వాటికి అవకాశం ఇవ్వకూడదు. పోలీసులపై ప్రజల్లో గౌరవం పెరిగేలా పనిచేయాలి. ఒకరి దగ్గర చేయిచాచే పరిస్థితి ఉండకూడదు. ఖద్దరు, ఖాకీలను సమాజం నిశితంగా గమనిస్తుంది. ఆ గౌరవాన్ని కాపాడుకునేలా నడుచుకోవాలి.." అని సీఎం రేవంత్ సూచించారు.

### సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై కఠినంగా ఉంటాం

సరికొత్త పంథాలో జరుగుతున్న సైబర్ నేరాలు, యువత భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినంగా ఉంటుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. నేరస్తులతో కఠినంగా వ్యవహరించాలని, బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని పోలీసులకు సూచించారు. హైదరాబాద్ నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సిబ్బందిని, కృత్రిమ మేధ (ఏఐ)ను వాడుకోవాలని డీజీపీ, హైదరాబాద్ సీపీలను ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు అమరులపై రాసిన 'అమరులు వారు' అనే పుస్తకాన్ని డీజీపీ జితేందర్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌లతో కలిసి సీఎం ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన రిటైర్డ్ ఐపీఎస్ అధికారుల వద్దకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి ఒక్కరిని పలకరించారు. కార్యక్రమంలో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సీఐడీ డీజీ శిఖాగోయల్, అడిషనల్ డీజీలు మహేశ్ భగవత్, సంజయ్ కుమార్ జైన్ ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డగా భరోసా ఇస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులకు ఎలాంటి అన్యాయమూ జరగదని ఒక బీసీ బిడ్డగా తాను విద్యార్థులకు మరోసారి భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు. అంతకుముందు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(నుడా) చైర్మన్‌గా నియమితులైన కేశవేణు బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వాటి రాజకీయ లబ్ధి కోసం గ్రూప్ -1 అభ్యర్థులను పావుగా వాడుకున్నాయన్నారు. కార్యకర్తలనుద్దేశించి... పార్టీ కోసం కష్టపడ్డ వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యమిస్తామని స్పష్టం చేశారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ... ప్రభుత్వంపై సోషల్ మీడియాతో పాటు కొన్ని మీడియా సంస్థల ద్వారా విపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

# గ్రూప్ -1 పరీక్ష ముందుకు పడదు.. రేవంత్ సర్కార్‌పై తీన్మార్ వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడిన తీన్మార్ మల్లన్న.. జీవో 29 వద్దని చెబుతున్నా అదే జీవో ప్రకారం ఇవాళ ప్రభుత్వం గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తోందని నా అంచనా ప్రకారం గ్రూప్ -1 పరీక్షలు ముందుకు వెళ్లే పరీక్షలేమి కావని అటు ఇటు ఊగి చివరకు ఎక్కడి నుంచి ప్రారంభమైందో అక్కడికే వచ్చి చేరుకునేలా కనిపిస్తోందని అన్నారు. తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయం, ఈడబ్ల్యూఎస్ కోటా ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు దక్కాల్సిన కోటాను పట్టపగలే అగ్రవర్ణాలకు అప్పజెప్పుతున్న విధానంపై గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. గతంలోనే ఈ సమస్యను గవర్నర్ కు వివరించినా ఇవాళ మరోసారి కలిసి గవర్నర్ కు వినతిపత్రం అందజేశామని చెప్పారు. పదే పదే పరీక్షలు వాయిదా పడటం వల్ల అభ్యర్థుల మనోధైర్యం దెబ్బతినేలా ఉందని అందువల్ల కోర్టు కేసుల పరిష్కారం తర్వాతే పరీక్షలు నిర్వహించే విషయాన్ని గవర్నర్‌కు నివేదించామన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్‌కు 72.4% హాజరు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతించారు. 1.30 గంటలకు కేంద్రాలను మూసి వేశారు. ఆలస్యంగా వచ్చినవారిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించలేదు. ఒకచోట నిమిషం ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకున్న అభ్యర్థిని లోపలికి అనుమతించక పోవడంతో.. ఆ అభ్యర్థి ప్రహరీగోడ దూకివెళ్లాడు. కానీ పోలీసులు వెంబడించి పట్టుకుని.. బయటికి పంపించేశారు.

**22,744 మంది హాజరు:** మొత్తం 563 గ్రూప్%-%1 పోస్టులకు సంబంధించి మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులను ఎంపిక చేయగా.. సోమవారం జరిగిన జనరల్ ఇంగ్లిష్ పరీక్షకు 22,744 మంది, అంటే 72.4 శాతం మంది హాజరయ్యారు. సరైన సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోకపోవడంతోపాటు ఇతర కారణాలతో చాలా మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకాలేదని అధికార వర్గాలు చెప్తున్నాయి. ఇక పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చేందుకు ప్రభుత్వం గట్టి ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్షా కేంద్రం చుట్టూరా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసింది. జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు.. పరీక్షా కేంద్రాల వద్ద పరిస్థితిని, నిర్వహణ తీరును పర్యవేక్షించారు.

**ఉత్కంఠకు తెర:** గ్రూప్-1 పరీక్షను వాయిదా వేయాలని, జీవో 29ను రద్దు చేయాలనే డిమాండ్‌తో అభ్యర్థులు కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనికితోడు తెలుగు అకాడమీ పుస్తకాలు అధికారికం కావని ప్రభుత్వం పేర్కొనడం, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, పలు ఇతర అంశాలపైనా ఆందోళన వ్యక్తమైంది. అభ్యర్థులకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మద్దతుగా నిలవడంతోపాటు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. మరోవైపు అభ్యర్థులు న్యాయ పోరాటానికి సైతం దిగారు. వారి పిటిషన్లను హైకోర్టు తిరస్కరించగా.. సోమవారం సుప్రీంకోర్టులో జరిగే విచారణపై ఆశలు పెట్టుకున్నారు. కానీ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేయడంతో.. ఉత్కంఠకు తెరపడింది.

### మధ్యస్తంగా జనరల్ ఇంగ్లిష్ ప్రశ్నపత్రం

మెయిన్స్ పరీక్షల్లో భాగంగా సోమవారం జరిగిన తొలి పరీక్ష.. జనరల్ ఇంగ్లిష్ ప్రశ్నపత్రం మధ్యస్తంగా ఉందని అభ్యర్థులు తెలిపారు. పదోతరగతి స్థాయిలోనే ప్రశ్నలు ఇస్తున్నట్టు టీజీపీఎస్సీ పేర్కొన్నా.. కొన్ని ప్రశ్నలు సులభంగా అనిపించినా, అర్థం చేసుకోవడానికి సమయం పట్టిందని పేర్కొన్నారు. క్వాలిఫయింగ్ పరీక్ష అయిన ఈ పేపర్ చాలా మంది అభ్యర్థులు అర్హత సాధించే విధంగానే ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్లో జనరల్ ఇంగ్లిష్ కీలకమైనది. అభ్యర్థులు ఈ పరీక్షలో అర్హత సాధిస్తేనే.. తదుపరి పరీక్షలకు సంబంధించిన మార్కులను పరిగణనలోకి తీసుకోవడమే దీనికి కారణమని నిపుణులు చెప్తున్నారు.

### అభ్యర్థులకు సీఎం శుభాకాంక్షలు

మెయిన్స్‌కు హాజరవుతున్న అభ్యర్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పరీక్షలకు హాజరవుతున్న వారందరికీ శుభాకాంక్షలు అంటూ సోమవారం 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఎటువంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాయాలని.. విజయం సాధించి, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అందులో పేర్కొన్నారు.

# మూసీపై సీఎంది పూటకోమాట

(మొదటి పేజీ తరువాయి)

ఆయన గుర్తుచేశారు. సెప్టెంబర్ 6న సీఎం విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ: దిరోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకాన మీ' అనే విజన్ డాక్యుమెం ట్‌లోనూ ఇదే విష యాన్ని పొందుపరిచారని పేర్కొన్నా రు. కానీ దీనిపై విపక్షాలు ప్రశ్నిస్తే తాను ఎన్నడూ రూ. 1.50 లక్షల కోట్ల ఖర్చవుతుందని చెప్పలేదంటూ సీఎం ఆవేశంతో ఊగిపోతున్నారని హరీశ్ ఎద్దేవా చేశారు. మూసీ పునరుజ్జీవం పేరిట ప్ర జాధనం లూటీ చేయాల నుకొనే ప్రభుత్వ కు ట్రను బట్టబయలు చేస్తామనిస్పష్టం చేశారు.

### ప్రవీణ్‌ను ఆహ్వానించి అరెస్టు చేస్తారా?

గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీసు అమరుల సంస్మరణ కార్యక్రమానికి మాజీ ఐపీఎస్ అధికారి, తమ పార్టీ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌ను ఓవైపు ఆహ్వానించి మరోవైపు హౌస్ అరెస్ట్ చేయడాన్ని హరీశ్‌రావు ఖండించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రకటన చేశారని.. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదమని హరీశ్‌రావు మండిపడ్డారు.

# జీఓ 29పై న్యాయ పోరాటం: కేటీఆర్

**హైదరాబాద్:** గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షల విషయంలో విద్యార్థుల కోరిక మేరకు బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో కేసు వేసిందని, జీఓ 29పై న్యాయ పోరాటం చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు చెప్పారు. 'మేము లేవనెత్తిన ఏ అంశాన్నీ సుప్రీంకోర్టు వ్యతిరేకించలేదు. జీఓ 29పై తీర్పు వచ్చేంత వరకు ఫలితాలు ఇవ్వవద్దని ఆదేశించడంతో పాటు వేగంగా విచారణ జరపాలని కోరింది. కోర్టు కేసు తేలేదాకా మేము విద్యార్థులకు అండగా ఉంటాం..'అని స్పష్టం చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సంజయ్, కోవాలక్ష్మి, కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, రసమయి బాలకిషన్, గ్యాదరి కిశోర్, నరేందర్‌తో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'జీవో 29 ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగించేందుకు రేవంత్ ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణేతరులకు పెద్ద ఎత్తున ప్రయోజనాలు కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. జీవో 29 విషయంలోనే కాదు,ం జీవో 48, గ్రూప్ 4 ఉద్యోగుల విషయంలో కూడా కోర్టులో పోరాడతాం.'అని తెలిపారు.

### రేవంత్‌రెడ్డికి సంజయ్ రహస్య మిత్రుడు

'విదేశీ పర్యటనకు వెళ్లిన జర్నలిస్టులను అవమానించానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీ విషయంలో మాకన్నా ఎక్కువ పోరాడాల్సిన బాధ్యత మీడియాదే. కళ్ల ముందే మూసీ పేరిట జరుగుతున్న కుంభకోణాన్ని ప్రశ్నిస్తున్నాం. మూసీ పేరిట లూటీని మరుగు పరిచేందుకు ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ నడుమ రహస్య స్నేహం కొనసాగుతోంది. రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ రహస్య స్నేహితుడు. అందుకే రేవంత్ ప్రభుత్వాన్ని మంత్రులు కూల్చేస్తారంటూ బండి సంజయ్ బాధపడుతున్నాడు. పొంగులేటి ఇంటి మీద ఈడీ దాడులు, కర్ణాటకలో వాల్మీకి స్కామ్, అమృత్ కుంభకోణంలో సీఎం బావమరిదికి కాంట్రాక్టు తదితరాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్పందించడం లేదు..'అని కేటీఆర్ అన్నారు.

# మనవరాలి పెళ్లి సంగీత్‌లో.. మల్లారెడ్డి ఊర మాస్ డ్యాన్స్



**హైదరాబాద్:** మాజీ మంత్రి మల్లారెడ్డి ఎప్పుడూ సోషల్ మీడియాలో ఎదో విధంగా హల్‌చల్ చేస్తుంటారు. తాజాగా మల్లారెడ్డి మనవరాలి పెళ్లి సంగీత్ కార్యక్రమంలో డ్యాన్స్‌ని ఇరగదీశారు. మంచి కాస్ట్యూమ్‌తో, మనవళ్లను పక్కన పెట్టుకొని.. కొరియోగ్రాఫర్లతో కలిసి అదిరిపోయే స్టెప్పులు వేశారు. మల్లారెడ్డి మనవరాలు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కూతురు వివాహం ఈనెల 27న జరగనుంది.

# చంగ్ ఏ చంగ్ కళతో సియోల్‌కే అందం!

**సియోల్ నుంచి ప్రత్యేక ప్రతినిధి:** చంగ్ ఏ చంగ్ నది పునరుజ్జీవం మొత్తంగా సియోల్ నగరానికే కళ తెచ్చింది. ఒకప్పుడు పారిశ్రామిక అభివృద్ధి కోసం నదిపై ఫ్లై ఓవర్‌ను నిర్మించి.. తర్వాత మురుగు, కాలుష్యంతో రూపు కోల్పోయిన నది కోసం ఫ్లై ఓవర్‌ను కూల్చేసి.. నదికి సహజమైన మునుపటి రూపు కల్పించింది. గతంలో చెత్త నుంచి విద్యుదుత్పాదన కోసం నిర్మించిన ప్లాంటును కూడా తొలగించింది. ఇప్పుడా ఆ ప్రాంతాన్ని ఒక గ్రీన్‌పార్కుగా మార్చనుంది. ఒకప్పుడు పలు ఆసియా దేశాలతో పాటు వెనకబడిన దేశంగా ఉన్న దక్షిణ కొరియా కాలాగుణంగా వ్యూహాలతో అభివృద్ధి చెందిన దేశంగా మారింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు నేపథ్యంలో దక్షిణ కొరియాలోని చంగ్ ఏ చంగ్ నదిని కొన్ని నెలల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి కూడా సందర్శించారు. సీఎం సూచనల మేరకు ఈ ప్రాజెక్టును శుక్రవారం మంత్రులు, మూసీ పరీవాహక ప్రాంతంలోని కొందరు ఎమ్మెల్యేలు, అధికారుల బృందం, పాత్రికేయుల బృందం కూడా పరిశీలించింది. ఇంతకీ ఆ ప్రాజెక్టు ఏమిటి? మూసీకి దానికి సారూప్యతలేమిటి? చంగ్ ఏ చంగ్ నది దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో 600 ఏళ్ల నుంచీ ఉంది. ఉత్తర కొరియాతో యుద్ధం ముగిశాక.. వేగవంతమైన ఆర్థిక వృద్ధిలో భాగంగా 1976లో ఈ నదిపై ఒక ఫ్లై ఓవర్ నిర్మించారు. పారిశ్రామిక రవాణా, వాహనాల రవాణాకు ఇది కీలకంగా ఉండేది. ప్రతిరోజు ఈ వంతెనపై 1.7 లక్షల వాహనాలు రాకపోకలు సాగించేవి. క్రమంగా అక్కడ మురుగు పేరుకుపోవడం, నదీ ప్రవాహం తీవ్రంగా కలుషితమవడం జరిగాయి. అయితే దేశం, సియోల్ అభివృద్ధి చెందాక.. 2002లో అదే ఫ్లై ఓవర్‌ను కూల్చేసి అక్కడ మళ్లీ పాత నదిని పునరుజ్జీవింపజేసింది. అయితే ఆ పునరుజ్జీవం నదికే కాదు. ఆ సియోల్ నగరానికి కూడా అన్నట్లుగా చేసింది. మురికి కూపంలా ఉండే ప్రాంతాన్ని ఇప్పుడు ఆ నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటిగా మార్చింది. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడింది. అన్నింటికీ మించి ఆ నగర ప్రజల జీవితాల్లో పునరుజ్జీవం నింపింది. ఇప్పుడది అత్యంత రద్దీ ప్రాంతం. దానికి ఇరువైపులా భారీ ఐదు నక్షత్రాల హోటళ్లు. 20నుంచి 50అంతస్థుల వరకు ఉన్న కార్యాలయ సముదాయాల టవర్లు. అలాంటి ప్రదేశంలో ప్రజలకు స్వచ్ఛమైన గాలి పీల్చుకునేందుకు, కాసింత సేద దీరేందుకు అనువైన చోటు. దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకూ ఒక ఆకర్షణీయ ప్రాంతం. పునరుజ్జీవం విషయంలో మూసీ, చంగ్ ఏ చంగ్ ది ఒకటే కథ అయినా....అనేక విషయాల్లో మాత్రం భిన్నత్వం ఉంది. ముఖ్యంగా నిర్వాసితుల విషయం. ఈ నది విషయంలో నిర్వాసితులు పెద్దగా లేరు. మూసీ విషయంలో నిర్వాసితులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. అదే సమయంలో మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు పొడవు హైదరాబాద్‌లోనే 55కిలోమీటర్లు. చియాంగ్ యాచిన్ నది పొడవు సియోల్‌లో 10.9 కిలోమీటర్లు మాత్రమే. వెడల్పు కూడా చాలా తక్కువ. దీని వెడల్పు కేవలం 30మీటర్లు మాత్రమే ఉంది. కొన్నిచోట్ల అంతకంటే తక్కువ కూడా ఉంది. దీన్ని ఒక నది అని కూడా అనలేం. ఒక సెలయేటి లాంటిది. దీని అడుగుభాగంలో రాళ్లను వేసి...స్టోన్ పిచ్చింగ్ చేశారు. అంటే అడుగున మట్టి, బురద కాకుండా రాతినేలలా ఉంటుందన్న మాట. మరోవైపు దీనిలోతు కూడా మూడు అడుగులు మాత్రమే ఉంటుంది. ఎప్పుడైనా వరద వస్తే మాత్రం కొంత పెరుగుతుంది. వరద నీరు వచ్చినా అది వెళ్లిపోయేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. అయితే పునరుజ్జీవ ప్రాజెక్టు విషయంలో మాత్రం రెండింటి మధ్య సారూప్యతలున్నాయి. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు గోదావరి నీటిని వినియోగించాలని నిర్ణయించగా చంగ్ ఏ చంగ్ పునరుజ్జీవానికి ఇక్కడి హాన్ నది నీటిని వినియోగించారు. శుద్ధి చేసిన మురికినీరు మూసీలోకలపడం, శుద్ధికోసం ఎస్టీపీల ఏర్పాటు ఎలా జరుగుతుందో చంగ్ ఏ చంగ్ లో కూడా అలానే శుద్ధిచేసిన నీటిని కలుపుతున్నారు. ఇక్కడ శుద్ధిచేసిన నీటిని కలిపేందుకు, అదేవిధంగా వర్షాల సమయంలో భారీగా వచ్చే నీరు ఈ నదిలోనే కలిసేందుకు రెండు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటుచేశారు. ఈ ప్రాజెక్టు వల్ల ఇక్కడ పర్యావరణం మెరుగుపడింది. ఉష్ణోగ్రతలు ఆ చుట్టూపక్కల ప్రాంతాల కంటే 3-4 డిగ్రీలు తక్కువయ్యే స్థాయికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

### మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ): గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (JHS) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు EJHS పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై



రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, HUJ అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

**త్వరలో ఉన్నత స్థాయి సమావేశం**

**– మంత్రి దామోదర రాజనరసింహ**

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహ హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.



## జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులను అరికట్టాలి

**సిరిసిల్లలో జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి**

**ఏడీజీపీకి టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతల విజ్ఞప్తి**

హైదరాబాద్,అక్టోబర్ 21: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసుల బనాయింపును వెంటనే అరికట్టాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఏడీజీపీ) మహేష్ భగవత్ ను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్,బండి విజయ్ కుమార్, రఘు, కార్యదర్శులు రాజశేఖర్, నవీన్,ఎస్ కే సలీమా, బిక్షపతి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి తదితరులు హైదరాబాదులో ఏడీజీపీని కలిసి వినతి పత్రం సమర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో తమ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు మహ్మద్ యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని ఆరోపించారు. అతనికి సంబంధం లేని ఒక కేసులో ఆయనను ఇరికించారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపించి అక్రమ కేసు బనాయించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులలో మొన్న రాత్రి జర్నలిస్టు సుదర్శన్ పై దుండగులు దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టారని, సుదర్శన్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో చాలా చోట్ల జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని, మరోవైపు కొందరు పోలీసు అధికారులు కక్ష్యపూరితంగా అక్రమ కేసులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వారు ఏడీజీపీని కోరారు.



## ఖిల్లా మైసమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి: కేఎల్ఆర్

**ఖిల్లా మైసమ్మ దేవాలయ నూతన చైర్మన్‌గా సురేంద్ర కుమార్**



ఎల్బీనగర్, వాయిస్ టుడే ప్రతినిధి: ఖిల్లా మైసమ్మ దేవాలయ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఎన్టీఆర్ నగర్ ఖిల్లా మైసమ్మ దేవాలయ నూతన చైర్మన్‌గా కుంచారపు సురేంద్ర కుమార్ నియమితులయ్యారు. సోమవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో దేవాలయం అభివృద్ధికి నోచుకోలేదని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఖిల్లా మైసమ్మ దేవాలయం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. దేవాలయ అభ్యున్నతికి పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కోరిన వారి కొంగుబంగారమై విరసిల్లుతున్న ఖిల్లా మైసమ్మ దేవాలయానికి ఏళ్ల చరిత్ర ఉందని ఆయన అన్నారు. దేవాలయ అభివృద్ధికి అందరూ తమవంతు సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయ అభివృద్ధి విషయమై సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి అత్యధిక నిధులను తీసుకొస్తానని హామీనిచ్చారు.

**విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్‌కు అష్టలక్ష్మి దేవాలయ పేరు: కేఎల్ఆర్**

విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ కు అష్టలక్ష్మి దేవాలయ పేరును పెట్టేలా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించడం జరిగిందని, అతి త్వరలోనే ఆ పేరును అధికారికంగా ఖరారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు నూతన కార్యవర్గసభ్యులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద గుప్త, పిసిసి కార్యదర్శి దేప భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి, ఖిల్లా మైసమ్మ దేవాలయ చైర్మన్ కుంచారపు సురేంద్ర కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ఆర్.కె.పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, కాంగ్రెస్ నాయకులు బేర బాలకిషన్, నల్లంకి ధనరాజ్ గౌడ్, వెంకటేశం గుప్త, డకియార్ నాయక్, పగిళ్ల భూపాల్ రెడ్డి, దేవాలయ ధర్మకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, సిబ్బంది శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశాలి దసరా మేళా

### హాజరైన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్



ఎల్బీనగర్ అక్టోబర్ 21 (వాయిస్ టుడే ) పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆటోనగర్ లోని హరిణ వనస్థలి అనన్య ఏకో టూరిజం పార్కులో నిర్వహించిన "పద్మశాలి దసరా మేళా" కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ ని సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. గీతా , నేత తదితర బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు. రాజ్యాధికారం సాధన ద్వారానే బడుగు వర్గాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, నిజాం సర్కార్ కు ఎదురొడ్డిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారు .. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ వాణిని, ప్రజల ఆకాంక్షలను మన్మోహన్ సింగ్, సోనియాగాంధీ లాంటి ఢిల్లీ పెద్దలకు వివరించి ఒప్పించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ గారు అని పేర్కొన్నారు. వ్యక్తిగతంగా నాకు కూడా ఎంతో ఆత్మీయుడని, ఆయన తన రాజకీయ జీవితానికి ఆదర్శమని మధుయాష్కీ గారు పేర్కొన్నారు. అంత గొప్ప వ్యక్తి.. ఎదుటివారి పట్ల చాలా మర్యాదగా, గౌరవంగా మాట్లాడే వారన్నారు. టీఆర్ఎస్ పార్టీ పుట్టినప్పుడు కనీసం గూడు కూడా లేదు అని.. తన ఇంటినే పార్టీ కార్యాలయంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన ఇంటిని ఇచ్చాడన్న అక్కసుతో.. అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆయన ఇంటిని కూల్చివేసిందని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే.. కిరణ్ కుమార్ రెడ్డి హాయంలో ఆయన అంతిమయాత్ర నిర్వహించుకునేందుకు కూడా సరైన సహకారం అందించలేదన్నారు. కేవలం బలహీనవర్గాల చెందినవాడన్న కారణంతోటే.. ఆయన సమాధికి స్థలం కేటాయింపు, ఘాట్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల కోసం నిలబడ్డ బలహీన వర్గాల ప్రజలకు ఇప్పటికీ సరైన న్యాయం దక్కటం లేదన్నారు. కేవలం అగ్రవర్ణాల వారికే వారు చనిపోతే ఎకరాల కొద్ది స్థలం ఇచ్చి గుర్తింపు ఇస్తున్నారని, రాజకీయంగా ఎదిగేందుకు బలహీనవర్గాలలో ఐక్యమత్యం ముఖ్యమని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ గుండు సుధారాణి గారు, మాజీ ఎమ్మెల్యే, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షుడు ఉన్న గణేష్ నేత , దసరా మహిళా చైర్మన్ కౌకుట్ల రవితేజ , సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, ప్రతినిధులు నారని రవీందర్, జిల్లా జగన్నాథం, దోర్నాల చంద్రమౌళి , చిట్టిప్రోలు శ్రీనివాస్, సంఘం రమేష్ చేరుపల్లి ప్రభాకర్, కొండ బత్తుల శ్రీనివాస్ , కర్నాటి శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ప్రొఫెసర్ సాయిబాబా పట్ల బీజేపీ ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తించింది

**నిర్దోషి అయిన ఆయనపై ఉపా చట్టం కింద కేసు దారుణం**

**సాయిబాబా సంస్మరణ సభలో మధుయాష్కి గౌడ్**

ఎల్బీనగర్ అక్టోబర్ 21 (వాయిస్ టుడే ): ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి ఎన్ సాయిబాబా సంస్మరణ సభ ఈరోజు బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ గారు హాజరై సాయిబాబా కుటుంబ సభ్యులతో మాట్లాడి.. తన సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. సాయిబాబా పట్ల అత్యంత అమానవీయంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. 90% అంగవైకల్యంతో బాధపడుతున్న సాయిబాబా గారిపై ఉపా చట్టం కింద కేసులు పెట్టి జైలుకు పంపడం, నిర్దోషి అయిన అతన్ని రాజ్యం హింసించిన తీరు బాధాకరమన్నారు. వందమంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ.. ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదు అన్న సూత్రం సాయిబాబా విషయంలో వర్తించలేదని, న్యాయ వ్యవస్థే తలదించుకునేలా బీజేపీ ప్రభుత్వం ఆయన పట్ల కర్కశంగా వ్యవహరించిందన్నారు. హింసనే నమ్ముకొని పాలనను సాగిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ ధమనకాండను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని సామాన్యుల గొంతుకగా రాజ్యాంగ విలువలు, హక్కులను కాపాడుకోవడం కోసం రాహుల్ గాంధీ గారు ఎంతో పోరాడుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మణ్, రవి చందర్, సాయిబాబా సహచరి వసంత, సోదరుడు రాందేవ్, కూతురు మంజీర తదితరులు హాజరయ్యారు.

## పేద ప్రజలను ఇబ్బందులకు గురి చెయ్యడం తగదు : బిజెపి నేత గౌతమ్ రావు



బర్కత్‌పుర, అక్టోబర్ 21బీ(వాయిస్ టూ డే): మూసీనది ప్రక్షాళన పేరుతో పేద ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో గౌతమ్ రావు మాట్లాడారు.ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ రేపు సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర బిజెపి ఆధ్వర్యంలో గోల్నాక డివిజన్ లోని తులసి రామ్ నగర్ లంక నుండి మూసీనదిని పర్యవేక్షించి, మూసీనది బాధితులను కలవడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే రామారావు పాటిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి హాజరు కానున్నారని గౌతమ్ రావు తెలిపారు. మూసీ నది తీరంలో ఉన్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చెయ్యాలని గౌతమ్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు కృష్ణ యాదవ్, అజయ్ కుమార్, శ్యామ్ రాజ్, కార్పోరేటర్ అమృత, రమేష్ యాదవ్, రవీందర్ గౌడ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కోసం కామాక్షి పురం లో అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు కామాక్షి పురం లో యుజిడి లైన్ వాటర్ లైన్ గురించి, రోడ్ల గురించి కాలనీకి సంబంధించిన వివిధ సమస్యల పై డి ఈ నాగమణి, వాటర్ డిపార్ట్మెంట్ ఏఈ రవీందర్, కిషన్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ తో కలిసి కాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకొని అధికారులకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దుర్గేష్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు,తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం,దర్శనాల సుధాకర్ చారి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పోలీసులపై అవగాహన

ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 21 (వాయిస్ టుడే) పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ, వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో నాదర్గుల్ కు చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పోలీసు స్టేషన్, పోలీసుల పనితీరుపై పూర్తి స్థాయి అవగాహన కల్పించిన సీఐ రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటేష్, కె రాజు, ఎఎస్ఐ యాదయ్య, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణలో టైగర్ ఇండియా ఖేలో ఫుట్‌బాల్ (IKF) సీజన్ 4 ట్రయల్స్




హైదరాబాద్, టైగర్ ఇండియా ఖేలో ఫుట్‌బాల్ సీజన్ 4 ట్రయల్స్ మెదక్, హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, మెహబూబ్‌నగర్‌లో జరగనున్నాయి. ఇండియా ఖేలో ఫుట్‌బాల్ (IKF), టైగర్ క్యాపిటల్, హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ మరియు సౌత్ క్లాన్ ఫుట్‌బాల్ క్లబ్‌తో జతకట్టి టైగర్ IKF సీజన్ 4 ట్రయల్స్ హైదరాబాద్ లెగ్ ని గోల్కొండ కోట వెనుక ఉన్న ఆర్టిలరీ సెంటర్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో 26-27 అక్టోబర్ 2024న. నిర్వహిస్తున్నారు.

## మహిళా అభ్యర్థి పట్ల మానవత్వం చాటిన ఎస్ఐ రాజు



ఇబ్రహీంపట్నం: అక్టోబర్ 21 (వాయిస్ టుడే) సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రూప్ వన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ సెంటర్లో పరీక్ష రాయడానికి వచ్చిన మహిళ అభ్యర్థికి కాలుకు గాయం కావడంతో నడవలేని స్థితిలో ఉండడంతో, ఎస్ఐ రాజు మానవతా దృక్పథంతో ఇతర సిబ్బంది సాయంతో ఆమెను మూడవ అంతస్తు నుంచి స్ట్రక్చర్ పై కిందికి తీసుకురావడం జరిగింది. మానవత్వం చాటుకున్న ఎస్ఐ రాజును పలువురు పోలీస్ అధికారులు అభినందించారు.

## మున్నూరు కాపు ముద్దుబిడ్డ..విద్యా కుసుమం" ఎంబీబీఎస్ విద్యార్థిని" భూపతి పల్లవికి" ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆశీర్వాదం

**స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మున్నూరు కాపు ముద్దుబిడ్డ..విద్యా కుసుమం" నీట్ పరీక్షలో ర్యాంకు సాధించి" ఎంబీబీఎస్ సీటు జనగామలో పొందిన నిరుపేద విద్యార్థినీ భూపతి పల్లవి కీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి బాసటగా నిలిచారు.ఉప్పల్ విజయపురి, సాయిబాబ కాలనీ కి చెందిన భూపతి చంద్రశేఖర్, వరలక్ష్మి ల కూతురు "భూపతి పల్లవి" కీ ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29,000/- రూపాయల చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా భూపతి పల్లవి..ఇంకా ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచి..ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి వైద్యురాలిగా నిరుపేదలకు సేవ చేయాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సాయిబాబా కాలనీ అధ్యక్షుడు అంజిరెడ్డి పాల్గొన్నారు.



## ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ఆదివాసి ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు**

సికింద్రాబాద్, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆదివాసి ఎరుకల సమగ్ర అభివృద్ధి కోసం ఏకలవ్య కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆదివాసి ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసి ఆదివాసి ఎరుకల సామాజిక వర్గానికి ఎస్టీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ లో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎరుకల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీరామ్ సదానందంతో కలిసి లోకిని రాజు మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి వలసలను అరికట్టి వలస వచ్చిన ఆదివాసి గిరిజన తెగలను ఎస్టీ హోదా నుంచి తొలగించి స్థానికంగా ఉండేవారికి న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరుకల ఎంపవర్మెంట్ స్కీంను అమలు పరచి ఊరికి దూరంగా శాస్త్రీయ పద్ధతిలో పందులను పెంచుకోవడానికి ప్రభుత్వం స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నిజాంపేట్ లో నిర్మించిన ఏకలవ్య ఆత్మగౌరవ భవనాన్ని ప్రారంభోత్సవం చేసి ఎరుకల జాతికి అంకితం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలానే ములుగు జిల్లా రామనుజపురం గ్రామంలో ఓరుగల్లు కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయాన్ని పునర్నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి కూతాడి రవికుమార్, కోనేటి నరసింహ, వనం రమేష్, శ్రీరామ్ ఆనంద్, నాగులు, ప్రభాకర్, కుతాడి సురేష్, కూరాకుల శ్రీనివాస్, పాత పల్లి నరసింహ, ఎల్లయ్య, రస్తాపురం సత్యనారాయణ, శ్రీరాములు, నిమ్స్ యాదగిరి, కూతాడి సాయి, మొగులయ్య, రవి, బాబురావు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

**కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి**

కూకట్ పల్లి, అక్టోబర్ 21(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో కమ్యూనిటి హల్ ను స్థానికులు ఈ కమ్యూనిటి హాల్ పరిశీలించి కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలో డివిజన్ లో మిగిలిన అభివృద్ధి పనులను పనులైన డ్రైనేజీ, మంచినీటి లైన్స్ పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతం చేయాలని జెడ్ సిని కోరారు. అందుకు అవసరమైన నిధులు కావలసిన పనులకు అంచనాలు తయారు చేసి అందిచాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



కూకట్‌పల్లి, అక్టోబర్ 21(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ జన్మదిన సందర్భంగా వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి బీఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు చేరేలా చేయడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం

**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందమల్ల పరమేశ్వర్ రెడ్డి**

**మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్న మందుముల పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ఇవి రెండూ కూడా మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకే రాష్ట్రంలో సరికొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు పోలేపక అంజయ్య గారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ,ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పోషించారు. ప్రభుత్వ ఆలోచనలకు, లక్ష్యాలకు అనుగుణంగా ఈ కమిటీలు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పోలేపాక అంజయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్,రాయని ఉదయ్ కిరణ్ అనిల్ గుప్తా ,నల్లగొండ సమ్మయ్య, శ్రీనివాస్, నరేందర్ ,మల్లికార్జున్ ,మల్లేష్, జానీ ,కిషోర్ రాజేష్ ,జోసఫ్, కాంతారావు ,జెమినీ ,రమేష్ రాజయ్య, శ్రీకాంత్ ,వేణు ,సుధాకర్ ,అఖిల్ జెమిని, వెంకట్ ,సుదర్శన్, శ్రీను రెహముద్దిన్ ,మహిళా నాయకులు నిర్మల ,యాదక్క, ఎల్లక్క ,శిరీష, జ్యోతి ,సరళ స్వప్న, రజిత ,స్వర్ణ ,రేణుక పాల్గొన్నారు.



## ఉన్నత విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

**ఉన్నత విద్యామండలి ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌లకు వినతి**

సికింద్రాబాద్, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉన్నత విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఉన్న మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలనీ, సోమవారం రోజు ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మెన్ బాలకిష్టారెడ్డి, వైస్ ఛైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తం లను కలిసి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి , పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేసి, ప్రతి విద్యార్థికి హాస్టల్ సదుపాయం కల్పించాలన్నారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలనీ, డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలనీ, "బి" కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేపట్టే ప్రక్రియని ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్లు గ్యార నరేష్, గ్యార క్రాంతి కుమార్, రెహమాన్‌లు పాల్గొన్నారు.

## డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**నవంబర్ 15 న డి ఎం జె యు ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ**

**రాష్ట్ర కమిటీ సమావేశం లో వెల్లడి**



సికింద్రాబాద్, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ (DMJU) రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం రోజు సికింద్రాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఏం జేయు వ్యవస్థాపకులు ఎంపెల్లి ముతేష్, రాష్ట్ర అధ్యక్షులు కే రాజేంద్ర ప్రసాద్,జాతీయ నాయకులు చందా శ్రీనివాస్ లు మాట్లాడుతూ డిజిటల్ మీడియా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం గత నెల సెప్టెంబర్ 20 న డిఎమ్జేయు ఆవిర్భావించిందని, నవంబర్ 15 న మహబూబాబాద్ లో ఆవిర్భావ సభ, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతీ డిజిటల్ మీడియాలో పని చేస్తున్న వారిని జర్నలిస్ట్ గా గుర్తించి అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో డిఎం జేయు ను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలోపేతం చేసి డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కార సాధనలో ముందుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, కర్ణ కుమార్, కే చెన్నయ్య, కోరే శ్రీనివాస్, ప్రవీణ్, సునీల్ చంద్ర, సంపత్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా నియంత్రణపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ వ్యాఖ్యల బాధాకరం

**చెతన ఫౌండేషన్ అధ్యక్షుడు, హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ కేశబోయిన శ్రీధర్**



నారాయణ గూడ:- అక్టోబర్ 21బీ( వాయిస్ టూడే): తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసిన "ఒక్కో జంట 16 మంది పిల్లల్ని ఎందుకు కనకూడదు?" అనే వ్యాఖ్యలు బాధాకరం మరియు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయి. వేగవంతమైన జనాభా వృద్ధితో ఎదురవుతున్న సవాళ్లు, వాటి ప్రభావాలు (వనరుల కొరత, నిరుద్యోగం, మౌలిక సదుపాయాలపై ఒత్తిడి)ను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.భారతదేశం, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో ఒకటిగా, జనాభా నియంత్రణ మరియు కుటుంబ ప్రణాళికకు చాలా కాలంగా ప్రాధాన్యత ఇస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో, ప్రతి జంట 16 మంది పిల్లలను కలిగించాలి అనే అభిప్రాయం, సమాజంలో మరింత సమస్యలను సృష్టించే అవకాశం ఉంది. రాజకీయ నాయకులు సమర్థమైన విధానాలను ప్రోత్సహించి, జనాభా నియంత్రణ మరియు కుటుంబ ప్రణాళికపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



కూకట్ పల్లి : అక్టోబర్ 21(వాయిస్ టుడే) మతిస్థిమితం లేని ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీపంలో బాలానగర్ తన నివాసం ఉంటున్న మహ్మద్ తౌఫిక్ హుస్సేన్ (42) గత కొంతకాలంగా మనిషిక వ్యాధితో బాధపడుతున్నాడు. కాగా అతని మానసిక పరిస్థితి సరిగా లేక ఇంటి వద్ద నుండి గురువారం బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు పరిసరాల్లో, తెలిసిన వారివద్ద విచారించినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచార తెలిసిన వారు ఫోన్ నంబర్ లో 8712663201 సంప్రదించాలని సూచించారు.



## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రం నుండి చాడ గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల వరకు నిర్మాణం చేయబోయే బీటీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి మండల నాయకులు,కార్యకర్తలు,పెద్దఎతున్న స్వాగతం పలికారు.




## యాదాద్రి యాదవ సత్రం నిర్మాణ భూమి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో యాదాద్రి యాదవ సత్రం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య కి యాదవ ట్రస్ట్ సభ్యులు ఘనస్వాగతం పలికారు.అనంతరం పూజలో పాల్గొని,ఆ తర్వాత నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.




## ఫీజుబకాయిల విడుదలకై ఏబీవీపి ధర్నా

తొర్రూరు, అక్టోబర్ 21 వాయిస్ టుడే : పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఏబీవీపి ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధారి సిద్దు మాట్లాడుతూ గత మూడేళ్లుగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని,పేద , మద్యతరగతి మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు కేవలం స్కాలర్ షిప్ మీదనే ఆధారపడి ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని అలాంటి వారికి ఉన్నత విద్య ను దూరం చేసేలా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది జూనియర్ ,డిగ్రీ, మరియు ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయని వాటిపై ఆధారపడ్డ వేలాదిమంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారు అని, ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవిపి నాయకులు మహేష్,రవి, గణేష్, మనోజ్, కార్తీక్,సాయి, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.



## మామునూరు పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ సిపి అంబర్ కిశోర్ ఝా

వరంగల్ (వాయిస్ టుడే) అక్టోబర్ 21 ఉమ్మడి వరంగల్లోని మామునూరు పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను తోపాటు పెండింగ్ ఫైల్స్, పలు దర్యాప్తులో ఉన్న కేసు వివరాలను పోలీస్ కమిషనర్ ఇన్స్పెక్టర్ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ సూచనలు చేశారు.

## ఎల్ఐసి బీమా సలహాదారులను కాపాడండి

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 21: ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐ ఆర్ డి ఏ ఐ) మరియు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) సంస్థ పాలసీలలో ఇటీవల తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి వరంగల్ 2 బ్రాంచ్ కార్యాలయం ముందు లియాఫీ 1964 యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.

యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు పబ్బ రాజా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏజెంట్లు లంచ్ అవర్ ధర్నా నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు వై వి కృష్ణారావు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. బ్రాంచ్ అధ్యక్షుడు పబ్బ రాజా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏజెంట్లకు అందించే కమిషన్ రికవరీ చేసే క్లా బ్యాక్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఈ నిర్ణయం ఏజెంట్లకు ఎంతో నష్టం చేకూర్చే విధంగా ఉందని దానిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి బీమా సలహాదారుల వృత్తిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి శ్రీనివాస్. ముఖ్య నాయకులు రాజిరెడ్డి, తిరుపతి, కోటేశ్వరరావు, రమేష్ సత్యనారాయణ, సతీష్, శ్రీను సురేందర్, రవిబాబు, రవీంద్ర సంతోష్, తిరుపతి రెడ్డి, కుమారస్వామి, మహిళా నాయకురాలు సునీత, ప్రతిమ, రజనీ మరియు సుమారు 100 మంది ఏజెంట్లు ఈ ధర్నాలో పాల్గొన్నారు.



# గీత కార్మికుల భద్రత కోసమే కాటమయ్య కిట్లు

### రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 21 : కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం నాడు వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలిసి గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని ఆయన అన్నారు.

కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10 వేల మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నామని, వరంగల్ జిల్లాలో 55 లక్షల రూపాయల వ్యయంతో 550 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నట్లు , అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 116 లబ్ధిదారులకు నేడు భద్రత కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఆమె అన్నారు.

గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 వేల రూపాయలు, ప్రమాదం జరిగితే 15 వేల రూపాయలు పరిహారం, ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.అంతకుముందు గీత కార్మికుడు ప్రయోగాత్మకంగా కాటమయ్యా భద్రత కిట్ ధరించి చెట్టు ఎక్కిన తీరును మంత్రి, కలెక్టర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పాలత, జిల్లా ఆబ్కారీ అధికారి చంద్రశేఖర్, గౌడ సంఘ నాయకులు నర్సయ్య, శ్రీనివాస్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సాకారసి కుంట బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవంలో పాల్గొన్న మంత్రి సురేఖ

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 21 :గ్రేటర్ వరంగల్ 33, వ డివిజన్ శాకరాసికుంటలో సోమవారం నాడు నిర్వహించిన నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదయ ధర్మ దాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రి సురేఖ కి బొడ్రాయి ప్రతిష్టాపన కమిటి సాదర స్వాగతం పలికింది. వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి సురేఖ ని కమిటి సభ్యులు శాలువాతో సత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, డివిజన్ వాసులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖ అందరిని పలకరించి, వారి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మంత్రితో సెల్ఫీలు తీసుకుని తమ అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా డివిజన్ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాట్లను కమిటీ ఘనంగా చేసిన సందర్భంగా వారిని మంత్రి అభినందించారు. అమ్మవారి దయ ప్రజలందరి పై వుండాలనీ, అందరి జీవితాలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వెలుగొందాలని మంత్రి ఆకాంక్షించారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందనీ, రైతులు ప్రకృతి విపత్తుల బారిన పడకుండా, పర్యావరణం వారికి అనుకూలించాలని మంత్రి సురేఖ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, కోడం శివకృష్ణ, కత్తెరసాల వేణుగోపాల్ , శ్రీధర్, మధుసూదన్, మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ



వాయిస్ టుడే తొర్రూర్ అక్టోబర్ 21: తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, పి.ఆర్.సిని ప్రకటించాలని,పెండింగ్ బిల్లులన్నీ వెంటనే క్లియర్ చేయాలని, 317 జీవో బాధితులను వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్ళే విధంగా చూడాలని, వివిధ రకాల గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమయపాలన లో మార్పు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలన్నిటిని పరిష్కరించాలని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయినులకు టైం స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ , బ్రహ్మానంద రెడ్డి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల వినతులను పరిశీలించి పరిష్కరించాలి


### కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్



హనుమకొండ జిల్లా, అక్టోబర్ 21(వాయిస్ టుడే): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై నుండి 106 వినతులు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం





**అమరవీరుల మార్గదర్శకాన్ని అనుసరిస్తూ ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలి**

**పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పూర్తి సహకారం**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 21 (వాయిస్ టుడే): శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , ప్రావీణ్య, కర్నల్ రవికుమార్, డిసిపిలు షేక్ సలీమా, రవీందర్ తో పాటు అదనపు డిసిపి లు, ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్ఐలు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శస్త్ర' చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహానుభావులు, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని అన్నారు. ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి నిజాయితీతో పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే ఉంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై ఉందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, 22 అక్టోబరు 2024



## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 21: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని దళారులను ఆశ్రయించి మోసపోవద్దని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బోయినపల్లి మండలంలోని తడగొండ ,అనంతపల్లి ,బోయిన్పల్లి కోదురుపాక , జగ్గారావు పల్లి, మాన్వాడ, మల్లాపూర్ నర్సింగాపూర్, విలాసాగర్ మర్లపేట గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారులకు విక్రయించకుండా నేరుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చి విక్రయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా రైస్ మిల్లర్ల తో కుమ్మక్కై బస్తాకు నాలుగు కిలోల చొప్పున కట్ చేసి రైతులను మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైనా రైస్ మిల్లర్లు ఏమైనా ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టి తీసుకురావాలని అవసరమైతే వారి లైసెన్స్ క్యాన్సిల్ చేయడంతో పాటు పిడి యాక్ట్ కూడా నమోదు చేపిస్తామని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఏమన్నా ఇబ్బందులు ఎదురైతే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, వ్యవసాయ అధికారి ప్రణీత , ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ,సింగిల్ విండో చైర్మన్లు జోగినపల్లి వెంకటరమణ రావు, ముదుగంటి సురేందర్ రెడ్డి,తీపి రెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ , మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ ల తో పాటు మాజీ,డైరెక్టర్ లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### సుందరగిరిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు

చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ ముద్దసాని రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రమణారెడ్డి తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో కాజా మొయినుద్దీన్ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు. చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చైర్మన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమ్యశ్రీ, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, ఏపీఎం మట్టేల సంపత్, సంఘం డైరెక్టర్లు అందే స్వామి, తాళ్లపల్లి తిరుపతి, చిట్టుమల్ల శ్రీనివాస్, చాద శ్రీధర్ రెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి, ముద్రకొల రాజయ్య, పేరాల లక్ష్మి,మాచమల్ల లక్ష్మి, బండి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, గందె సంపత్ వివిధ క్లస్టర్ల ఏఈవోలు పంచాయతీ కార్యదర్శులు రైతు సోదరులు వివిధ పార్టీ ప్రతినిధులు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.



## కల్లోజి జయమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీ వద్దిరాజు

కొత్తగూడెం, అక్టోబర్, 21: లిసీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి శ్రీమతి కల్లోజి జయమ్మ ఇటీవల మరణించగా ఈ రోజు కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం లోని వారి నివాసానికి రాజ్యసభ వద్దిరాజు రవిచంద్ర , జర్నలిస్ట్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణతో కలిసి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. . ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తల్లిని కోల్పోయి దు:ఖంలో ఉన్న శ్రీనివాస్ కు ఎంపీ రవిచంద్ర మనో ధైర్యాన్నిచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు ఈ కార్యక్రమం లో లక్ష్మీదేవి పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోటే వెంకటేశ్వర్లు, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు

**నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్న బిజెపి, బీఆర్ఎస్‌లు**

**బీఆర్ఎస్ లో హరీష్ రావు, కేటీఆర్.. బిజెపిలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఒకరిపై ఒకరు పోటీ**

**ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ముప్పేట దాడులు చేస్తున్నాయి**

**రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలి**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం డాక్టర్ కావ్య**



ఉమ్మడి వరంగల్, అక్టోబర్21 (వాయిస్ టుడే): జనగామ జిల్లాకు దేవాదుల ప్రాజెక్టు వరప్రదాయని అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి స్పష్టం చేసారు. దేవాదుల ప్రాజెక్టుతో జనగామ జిల్లా రూపు రేఖలు మార్చించిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే అత్యధిక ధాన్యం దిగుబడి జనగామ జిల్లాలోనే జరుగుతుందని అది దేవాదుల ప్రాజెక్టు వల్లే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి, జనగామ జిల్లా అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. గత పాలనలో అభివృద్ధిని పక్కన పెట్టి కమిషన్లకు కక్కుర్తి పడ్డారని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని పాటిష్టం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్..**

బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన విద్యార్థులను, నిరుద్యోగులను అడ్డు పెట్టుకుని అనవసరమైన ఆందోళనలు చేస్తూ వారిని పెడదారి పట్టిస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ పైన, సీఎం రేవంత్ రెడ్డి పై బీజేపీ, బీఆర్ ఎస్ ముప్పేట దాడి చేయడం సరికాదని అన్నారు. 10 ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించకుండా, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బీఆర్ఎస్ లో హరీష్ రావు, కేటీఆర్ మధ్యలో పోటీ ఏర్పడిందన్నారు. పేపర్లలో, టివి ఛానల్ లో పోటీపడి మరీ పెయిడ్ ఆర్టికల్స్ రాయించుకుంటున్నారని ఎద్దేవాచేశారు. ఒకరిని చూసి ఒకరు ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. 10ఏళ్లలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను దోచుకున్నారు. 2014లో కేసీఆర్ కుటుంబం ఆస్తులు ఎన్ని? ఈ రోజు మీ ఆస్తులు ఎన్ని బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మీరు నిజాయితీ పరులు అయితే తెలంగాణ ప్రజల మీద మీకు ప్రేమ ఉంటే వెంటనే ఆస్తుల వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేసారు.

బీజేపీకి ఏ హక్కుఉందని మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండి పడ్డారు. బండి సంజయ్ ఒక కేంద్ర మంత్రి అనే విషయం మర్చిపోయి రోడ్డు పై కూర్చొని ధర్నా చేయడానికి సిగ్గుండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు అన్నారు కనీసం 2 వేల ఉద్యోగాయాలు కూడా ప్రకటించ లేదన్నారు. బీజేపీ నాయకులు ఒకరు హైడ్రా ను సమర్థిస్తే, మరొకరు విమర్శిస్తున్నారని.. ఒకరు మూసి ప్రక్షాళన చేయాలంటూ మరొకరు వద్దంటూ మాట్లాడడం వారిలో వారికి క్లారిటీ లేదని ఎద్దేవాచేశారు. ఏ ఒక్క ప్రాజెక్టును తెలంగాణకు తీసుకురాలేని నాయకులు ఏ ముఖం పెట్టుకొని మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్యే మండి పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి తోడుగా నిలబడాలని పిలుపునిచ్చారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు మార్కెట్ నిధుల నుండి 5రూపాయలకు మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. రైతులకు విశ్రాంతి భవనం, ఇంటర్నల్ సిసి రోడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మార్కెట్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

**వరంగల్ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..**

నూతన పాలక మండలికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వ్యవసాయ మార్కెట్ కమిటీ జనగాం పాలకమండలి రైతుకు అండగా నిలబడి మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ఈ మార్కెట్లో రైతులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, మార్కెట్ ను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు అండగా నిలుస్తుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. రైతుని రుణ విముక్తిని చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. భారతదేశంలో మొదటిసారిగా 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ఇప్పటికీ 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేసిందని ఎంపీ పేర్కొన్నారు. 9డిసెంబర్ 2024 వరకు సోనియాగాంధీ పుట్టినరోజు వరకు మొత్తం 42 లక్షల మంది రైతులకు 31వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేయాలని ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్ట పడి పని చేసే ప్రతీ ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండాను బలంగా పాతే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతిపక్షలకు కాంగ్రెస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుంది... చేసేదే చెప్తుందని ఎంపీ అన్నారు. జనగామ మార్కెట్ పెద్దదని, మార్కెట్ కమిటీ పై బాధ్యతలు కూడా పెద్దగానే ఉంటాయన్నారు. మార్కెట్ అభివృద్ధికి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కంది తిరుపతిరెడ్డి



చిగురుమామిడి (వాయిస్ టుడే): హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కంది తిరుపతిరెడ్డి నియామకం అయ్యారు. తిరుపతి రెడ్డి ప్రస్తుతం చిగురుమామిడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. వైస్ ఛైర్మన్ గా అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.



## ఈనెల 23న రాజంపేటలో సహ చట్టంపై అవగాహన

వాయిస్ టుడే కామారెడ్డి : ఈ నెల 23న కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని మహిళా మండలి (SHG) సమైక్య ఐకేపీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాజీ ద్వితీయ శ్రేణి జ్యూడీషియల్ న్యాయమూర్తి, సహ చట్టం రాష్ట్ర డైరెక్టర్ %హీూ% సలీం తెలిపారు. వివిధ మహిళా సంఘాల సభ్యులకు సమాచార హక్కు చట్టం 2005, మహిళా హక్కులపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## నూతన సీజర్స్ సెలూన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



కామరెడ్డి వాయిస్ టుడే : కామారెడ్డి పట్టణంలోని నూతన సీజర్స్ సెలూన్ స్టూడియో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, సూర్య భాయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులను త్వరగా పరిష్కరించాలి

కామారెడ్డి వాయిస్ టుడే : ప్రజావాణికి వచ్చే దరఖాస్తు దారుల అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు వారి సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు అర్జీ దారుని సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ రోజు (56) పలు సమస్యలపై దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రజావాణి లో జడ్పీ సి.ఈ.ఒ. చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి వాయిస్ టుడే : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏమైనా సమస్యలు వచ్చినపుడు జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం నెంబర్ 08468 220051 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున కలెక్టరేట్ లోని పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు వచ్చినపుడు కంట్రోల్ రూం కు ఫిర్యాదు చేయ వచ్చని తెలిపారు. కంట్రోల్ రూం లో అందిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరులకు నివాళి

రాజమహేంద్రవరం, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణ లో అసువులు పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా సోమవారం తూర్పుగోదావరి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అమరవీరుల స్మారక స్థూపం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా నిద్రపోయిన మేల్కొని ఉండే ఒకే ఒక్క డిపార్ట్మెంట్,పోలీస్ డిపార్ట్మెంట్ అని అన్నారు.జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి 11 రోజులపాటు పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.

1959లో, లద్దాఖ్‌లో ఇండియా చైనా బోర్డర్ వద్ద చైనీస్ ట్రూప్ అంబుష్ చేయగా ఆ కాల్పుల్లో 10 మంది భారత జవానులను మృతి చెందడంతో దేశవ్యాప్తంగా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు అని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడాది కాలంలో 214 మంది పోలీసులు అమరవీరులైనట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరు(నరేంద్ర, గణేష్) పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి అమరులైనట్లు తెలిపారు. అమరవీరులైనారు. పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసు డిపార్ట్మెంట్ ఎల్లప్పుడు వారికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు.



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ పి. ప్రశాంతి మాట్లాడుతూ దేశ సార్వభౌమాధికారాన్ని, దేశ పౌరుల ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో పోలీసులు ప్రదర్శించిన త్యాగాలను స్మరించుకునే రోజు అని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం స్వీకరించిన నాటి నుండి ప్రమాదకరమైన ఘటనలు ఎదుర్కొంటూ దేనికి కూడా జడవకుండా,బెదరకుండా తీసుకున్న ఈ ఉద్యోగ బాధ్యత ఈ ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణలో అసువులు బాసిన కూడా వారిని రక్షించే గొప్ప ధైర్యము కలిగినటువంటి వృత్తి పోలీస్ వృత్తి అన్నారు. పోలీసు శాఖలో పని చేసే ప్రతి అధికారి నిత్యం తన కోసం కాకుండా ప్రజల కోసమే పనిచేస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా పోలీస్ విభాగంలో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన వారి బంధువులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన్ని రాములు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, అడిషనల్ ఎస్పీ( లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు, ఇన్స్పెక్టర్( ఎస్ బి) అనసూరి శ్రీనివాసరావు, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది హాజరై పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి, స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు.




## పిజి ఆర్ ఎస్ లో 144 అర్జీలు

### - కలెక్టర్ పి ప్రశాంతి

రాజమహేంద్రవరం, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): అర్జిదారులు వచ్చే వారం నుంచి నేరుగా సంబంధిత అధికారులను కలసి అర్జీ అందచేస్తారని, వాటిపై అధికారులు మార్జినల్ రిమార్క్ పేర్కొంటూ ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజల నుంచి వివిధ శాఖలకు చెందిన అంశాల పై, సమస్యలు పరిష్కారం కోసం అర్జిలను ఇచ్చేందుకు వస్తున్నారని అన్నారు. ఇందులో చాలా సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కారం లభిస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది తమకి వొస్తున్న ఫిర్యాదుల పరిష్కారం కోసం అంకిత భావంతో వ్యవహరించాలని సూచించారు. ఇందులో భాగంగా వొచ్చే వారం పిజిఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల సమస్య తెలుసుకుని, సంబందించిన అధికారి, సిబ్బందితో మాట్లాడి, సమస్య పరిష్కార మార్గాలు, ఏ విధంగా చర్యలు తీసుకోవాలని వంటి సమగ్ర వివరాలు మార్జిన్ రిమార్క్ లో పేర్కొంటూ వివరణ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకే ఫిర్యాదు తిరిగి తిరిగి రావడం వంటి వాటిని రాకుండా అధిగమించడం సాధ్యం అవుతుందన్నారు. రెవెన్యూ 58, పోలీస్ 23, పంచాయతీ రాజ్ 16, వ్యవసాయ శాఖ 10, ఇతర శాఖలు 37 వచ్చాయని తెలిపారు. ఆన్లైన్ లో 134, ఆఫ్ లైన్ లో 10 అర్జీలు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో జి నరసింహులు, ఆర్డి టూరిజం వి. స్వామి నాయుడు, డి సి వో ఆర్. శ్రీరాములు నాయుడు, జిల్లా మేనేజర్ (సి ఎస్) టి. రాధిక, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ఫోరం మండల కమిటీ ఎన్నిక



వేములపల్లి అక్టోబర్ 21( వాయిస్ టుడే): తెలంగాణ ఉద్యమ ఫోరమ్ వేములపల్లి మండల కమిటీ అధ్యక్షులు నల్లగంతుల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి తండు నాగేష్,లను నియమించారు ఇందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు కుక్కముడి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు డా. చీమ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియ జేశారు .నిజమైనా తెలంగాణ వాధులను, కళాకారులను,గుర్తించి వారికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తున్నారు గతంలో గెలుపు గుర్రాలకే ప్రాధన్యం ఇచ్చారని వాపోయారు తెలంగాణ ద్రోహులకు మంత్రి పదవులు ఇచ్చారు తెలంగాణ కోసం కష్టపడ్డ కార్యకర్తలను ఓడిపోయిన ఏమ్మెల్యే లను తుంగలో తొక్కేసారు, తెలంగాణ కోసం పోరాటం చేసి గాయపడిన ప్రతి ఒక్కరు ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు వేములపల్లి మండలంలోని తెలంగాణ వాదులు త్వరలో మండల కమిటీని పూర్తి చేసి గ్రామ కమిటీలను కూడా నిర్మాణం చేస్తానని మండల కమిటీ అధ్యక్షులు నల్లగంతుల వెంకటేశ్వర్లు తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు హుస్నాబాద్ మార్కెట్ పదవులు



వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)అక్టోబర్ 21:హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లుగా చిగురు మామిడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి .వైస్ చైర్మన్ అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగ పెల్లి ఐలయ్యలను నియమించినట్లు బిసి రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరి నియమకం పట్ల హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలియయజేశారు.

# అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో అమరవీరులకు ఘన నివాళి

అనకాపల్లి, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణణ్ పేర్కొన్నారు. అనకాపల్లి పోలీస్ ప్రధాన కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో శాంతి భద్రతలు పరిరక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని, ప్రతీ ఒక్కరూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ, పోలీసు కుటుంబాలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు మాట్లాడుతూ అక్టోబర్ 21, 1959న చైనాతో మన సరిహద్దును రక్షించే క్రమంలో ప్రాణాలర్పించిన 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలను కొనియాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం స్మృత్యార్థం జరుపుకుంటున్నమన్నారు.

ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 216 మంది, మన రాష్ట్రంలో ఇద్దరు పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించినట్లు వెల్లడించారు.పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, రక్తధాన శిబిరాలు నిర్వహించి పోలీస్ అమరుల త్యాగాలను, సేవలను తెలియజేస్తామన్నారు.

పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి పలు చర్యల చేపడుతున్నట్లు చెప్పారు.అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని, పోలీసు కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటామని




అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అమరవీరుల స్మృతి స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించి, గౌరవ వందనం చేశారు. పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

అక్టోబర్ 21 నుండి 31 రాష్ట్రీయ ఏక్తా దివాస్ వరకు పోలీసు అమర వీరుల త్యాగాలు గుర్తు చేసుకుంటూ ప్రజల్లోకి వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అమరులైన 13 మంది కుటుంబాలకు 10,000 నగదు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, పరిపాలనాధికారి ఎ.రామ్ కుమార్, ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, లక్ష్మి, వినోద్ బాబు, రమేష్, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి, సంజీవరావు మరియు ఇతర జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీసు అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన అధికారులు

కామరెడ్డి వాయిస్ టుడే : పోలీసు అమరవీరులకు ఆ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. అమరవీరుల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ శాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది నివాళులర్పించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అసువులుబాసిన అమరుల సేవలను గుర్తు చేసుకున్నారు.




## డయాలసిస్ బాధితులకు పెన్షన్ అమలు చేయాలి

వాయిస్ టుడే : కామారెడ్డి జిల్లాలోని డయాలసిస్ బాధితులకు ప్రభుత్వం పెన్షన్ అమలు చేయాలని బాధితులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. కలెక్టర్ ఆశిష్ శాంగ్వాన్కు వినతిపత్రం అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో పనులు చేసుకోలేక పోతున్నామని, కుటుంబ పోషణ భారంగా ఉందని, ప్రతి నెల మందులకు రూ. 5 నుంచి 6 వేలు ఖర్చు అవుతుందని తెలిపారు. తక్షణమే రూ. 10వేలు పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోయిని నిర్మల జయరాజ్

### ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్న మంత్రి పొన్నం ప్రభాకర్



వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)అక్టోబర్ 21:సిద్దిపేట జిల్లా కోహెడ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వరికోలు మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బోయిని నిర్మల జయరాజ్,వైస్ చైర్మన్ గా మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు భీం రెడ్డి తిరుపతి రెడ్డి మరియు సభ్యులుగా. మహ్మద్ అంకుస్, చింతలపల్లి జనార్ధన్ రెడ్డి, మౌటం విజయ, దూలం శ్రీనివాస్ గౌడ్, చామంతుల శ్రీధర్, బిజుగ యాదగిరి, సుంకరి సారయ్య, పులి రాజు గౌడ్, చేపూరి శ్రీశైలం, గాదాసు రాజేందర్, నీలం సుధీర్ రెడ్డి, గొట్టమల్ల మహేశ్ కుమార్‌ను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియమించారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ నియమించినందుకుకోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదములు నూతన మార్కెట్ కమిటీ కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు .

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



అనంత పురం అక్టోబర్ 21 వాయిస్ టుడే : బుక్కరాయసముద్రం మండలం జంతులూరు లోని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు 14వ పటాలము నందు ఎస్పీ ప్రభు కుమార్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం – 2024 కార్యక్రమానికి హాజరయ్యి దేశ రక్షణ కోసం ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నివాళు లర్పించారు.గత ప్రభుత్వంలో అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టడానికి డిప్యూటేషన్ పై ఉద్యోగరీత్యా వెళ్లి ఎర్రచందనం ముఠా దాడిలో పోరాడి ప్రాణాలర్పించిన గణేష్ అనే స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ కుటుంబానికి 14వ బెటాలియన్ తరపున ఎమ్మెల్యే జ్ఞాపకను అందజేసి కానిస్టేబుల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన పోలీసులు ఎంతో ధైర్య సాహసాలతో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి,చట్టాన్ని రక్షిస్తూ,ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, సమాజానికి అండగా నిలుస్తున్నారు.ప్రజల కోసం,దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుంటు,పోలీసుల నిస్వార్థ సేవలకు,అంకిత భావాలకు కట్టుబడి ఉందామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.

## వాటర్ మెన్‌లకు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ శిక్షణ కార్యక్రమం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట మండలంలోని గ్రామపంచాయతీల సిబ్బంది వాటర్ మెన్ లకు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారిచే ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ ఆర్ డబ్ల్యు ఎస్ వై కృష్ణయ్య, డి ఈ బి పద్మావతి, ఏఈ ప్రజ్ఞ, ఎంపీ ఓ సలీం, గ్రామపంచాయతీల వాటర్ మ్యాన్లు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 22 అక్టోబరు 2024



## సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా

కోదాడ/నడిగూడెం: అక్టోబర్ 21(వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం నడిగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా అనంతరం డిప్యూటీ తాసిల్దార్ హేమలత కి మెమోరన ఇస్తున్న సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, ఎస్కే మస్తాన్, వెంకట్ రెడ్డి, తిరపయ్య, శ్రీనివాస్, నాగరాజు, లింగయ్య, వెంకన్న పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగం మరువలేనిది

### బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

మందమర్రి, అక్టోబర్ 21, (వాయిస్ టుడే) విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగం మరువలేనిదని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అన్నారు. సోమవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అధికారులు సిబ్బంది నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, విధి నిర్వహణలో తమ అమూల్య ప్రాణాలను త్యాగం చేసిన పోలీసులను స్మరిస్తూ అమరవీరులకు నివాళులర్పించడం జరిగిందని అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎప్పుడూ తోడుగా ఉంటామని, దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. సంస్కరణ దినోత్సవం రోజున మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.తీవ్రవాదం ఎక్కువగా ఉన్న సమయంలో చేసిన ప్రాణత్యాగం ఫలితంగా ఈరోజు మనం స్వేచ్ఛగా ఉన్నామని వారి పోరాటపడి మనం కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి సబ్ డివిజనల్ సిఐలు, ఎస్ఐ లు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మందమర్రి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఆవరణలో వాలీబాల్ కోర్టు ప్రారంభం

పోలీస్ అమరవీరల సంస్మరణ దినోత్సవం మందమర్రి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ప్రారంభించారు.అనంతరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో వాలీబాల్ ఆడడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఎసిపి పేర్కొన్నారు.

## రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

### తెలంగాణ ఉధ్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య



ముదిగొండ మండలం అక్టోబర్ 21 వాయిస్ టుడే : తెలంగాణ ఉధ్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా ముదిగొండ మండలం సువర్నాపురం గ్రామానికి చెందిన పసుపులేటి నాసరయ్య ఖమ్మం జిల్లాలో టి.ఆర్.ఎస్ 2001లో ఉధ్యమంలో పాల్గొని పనిచేసినందుకు మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ఆయనను ఖమ్మం జిల్లా మొట్టమొదటి అధ్యక్షుడుగా నియమించారు. తరువాత 2005 సం?లో రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో టి.ఆర్.ఎస్ ప్రభావం లేనప్పుడు ఎంతో కష్టపడి పనిచేసి జిల్లా కమిటీని, మండలం కమిటీలను ఏర్పాటు చేసిన ఉధ్యమ చరిత్రను చూసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఉధ్యమ కారులఫోరం జిల్లా అధ్యక్షులుగా నియమించారు. నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డా.. రామ శ్రీనివాస్ కి మరియు నూతనంగా రాష్ట్ర ఉధ్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా.. కె.వి. కృష్ణారావు కి తెలంగాణ ఉధ్యమాభినందనములు, కృతజ్ఞతలు తెలిపారు అలాగే రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం డా.. శ్రీనివాస్ మరియు డా..కె.వి క్రిష్ణారావుల సలహాలతో తనకిచ్చిన భాధ్యతను జిల్లా ఉధ్యమకారుల ఫోరంను నిస్వార్ధంగా పనిచేసి బలోపేతం చేస్తానని మీడియా సమావేశంలో తెలిపారు.ఉమ్మడి జిల్లాలో ఉధ్యమకారులను, అన్ని వర్గాల ఉధ్యమకారులను కలుపుకొని, ఉధ్యమాన్ని బలోపేతం చేసి, జిల్లా కమిటిని, మండల కమిటీలను, నియోజకవర్గ, పార్లమెంట్, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకొని, అసెంబ్లీ ఎలక్షన్స్ ముందు ఉధ్యమకారులకు మానిఫేస్టో లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేసిన ప్రతి ఉధ్యమకారునికి ఇంటి స్థలం 250 గజాల ఇంటి నిర్మాణము ఉధ్యమ కారులకు ఆర్థిక సహాయం, పెన్షన్, సంక్షేమ బోర్డు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యకార్డు, సంక్షేమ పథకములు సాధించుటకు అందరం కలిసి ఉధ్యమం చేసి సాధించుకుంటాం అని తెలియచేసారు.

# కాకినాడ జిల్లాలో పోలీస్ అమరవీరులకు ఘన నివాళి



కాకినాడ, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశ భద్రత ప్రజారక్షణకై పోలీస్ సేవలు త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్ పేర్కొన్నారు. కాకినాడ పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం పోలీస్ అమరవీరులకు కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అధికారులు మరియు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఇతర ప్రజాప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాకినాడ ఎమ్మెల్సీ శ్రీమతి కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ హెూం మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. దేశ రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పనిచేసేలా పోలీసులను వెన్నుతట్టి ప్రోత్సహించి విధుల నిర్వహణ కోసం పంపిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.వ్యక్తిగత జీవితం కంటే దేశ రక్షణకు, ప్రజల రక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ పోలీసులు చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిమగ్నమై, విధి నిర్వహణలో అశువులు బాసిన, అమర పోలీసు సోదరులకు భాష్పాంజలి ఘటిస్తూ యావద్భారత దేశం ఈ రోజు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నదని, 1959 వ సంవత్సరము అక్టోబరు 21వ తేదిన భారత దేశం పై చైనా దురాక్రమణకు పాల్పడినదని, రక్తాన్ని గడ్డకట్టించే చలిలో దేశరక్షణ కోసం కాపల డ్యూటీ లో వుండి అకస్మాత్తుగా దొంగదెబ్బ తీసిన చైనా ముష్కర సైనికులతో వీరోచిత పోరాటం చేసి 10 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లు అశువులు బాసారని, వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరము అక్టోబరు 21 న "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకుంటున్నామని తెలిపారు. దేశ రక్షణ కొరకై సరిహద్దుల్లో, అహర్నిశలు విధినిర్వహణ చేస్తున్న మిలటరీ జవానులు వారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువులతో వీరోచితంగా పోరాడుతూ వున్నారని కొనియాడారు. మరణించిన పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం తరుపు నుండి 10,000 రూపాయలు చొప్పున 13 మంది కుటుంబ సభ్యులకు అందచేశారు.

కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన శ ఎం జె వి భాస్కర రావు, అడిషనల్ ఎస్పి (ఏఆర్ ) ఎస్ శ్రీనివాసరావు, ఏ ఆర్ డి ఎస్ పి చంద్ర శేఖర్, కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, సీఐ లు, ఏ ఆర్ ఆర్ ఐ రామకృష్ణ, ఎస్ఐలు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## ప్రజలు, కార్యకర్తలు నా దేవుళ్ళు

### పదేళ్లుగా బండారు కుటుంబాన్ని ఆదరిస్తున్నారు

### ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం

### ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

### టిడిపి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం




అనంత పురం అక్టోబర్ 21 వాయిస్ టుడే : ప్రజలు ,కార్యకర్తలు, నాయకులే తమ దేవుళ్ళు అని పదేళ్లుగా బండారు కుటుంబాన్ని శింగనమల నియోజవర్గ ప్రజలు ఆదరిస్తున్నారని 2024 లో తనను భారీ మెజార్టీతో గెలిపించిన శింగనమల నియోజవర్గ ప్రజలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని అరవింద నగర్లో ఎమ్మెల్యే నివాసం వద్ద టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడంతో పాటు జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ధిసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి, మాజీ జడ్పిటిసి శాలిని దొర, టిడిపి నాయకులు వెంకట నరస నాయుడు, పర్వతనేని శ్రీధర్ బాబు, గుప్త ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూజాతీయ టిడిపి అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు,రాష్ట్ర అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్ పిలుపుమేరకు టిడిపి సభ్యత్వ నమోదు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకులు,కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదును భారీగా చేయించి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం టాప్ ప్లేస్ లో ఉండడానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.సభ్యత్వం కలిగిన ప్రతి ఒకరికి 5 లక్షల రూపాయల బీమా,అదే విధంగా మృతి చెందిన కార్యకర్తల అంత్యక్రియల కు 10వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సింగనమల నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యం అని అన్నారు. తనకు ఎవరితో ఎటువంటి విభేదాలు లేవని అందరితో సఖ్యతగా ఉంటూ ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో 113 నీటి యాజమాన్య సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



రాజమహేంద్రవరం, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) తూర్పుగోదావరి జిల్లాలోని 113 నీటి యాజమాన్య సంఘుల ఎన్నికలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల అయినట్లు చెప్పారు. దీనికి సంబంధించి ఓటర్ జాబితా సిద్ధం చేసేందుకు ప్రతి మండలానికి నీటి వినియోగ దారుల సంఘం పరిధిలో సంబంధిత తహాశీల్దారును ఆథరైజ్డ్ అధికారిగా,ఆయకట్టు వివరాలు సమగ్రంగా చూసేందుకు నీటి పారుదల శాఖ తరపున అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమించినట్లు చెప్పారు. నోటిఫికేషన్ అక్టోబర్ 21 కాగా, ప్రాదేశిక నియోజకవర్గాలు యొక్క ప్రచురణ ఇదే నెల 31 వ తేదీగా చెప్పారు.ప్రాదేశిక నియోజకవర్గాలు అభ్యంతరాలు స్వీకరణ నవంబర్ 1, రెండు తేదీల వరకు, అభ్యంతరాలపై నిర్ణయం మూడో తేదీ గా చెప్పారు. తుది ప్రచురణ మూడవ తేదీ గా పేర్కొన్నారు. భూ యాజమానుల ఓటరు జాబితా తయారీ నవంబర్ ఆరో తేదీ నుంచి పదో తేదీ వరకు ఉంటుందన్నారు. అభ్యంతరాల స్వీకరణ 11,12 తేదీల్లో ఉంటుందన్నారు. అభ్యంతరాలపై నిర్ణయం 13వ తేదీ గా చెప్పారు.భూ యాజమానులు తుది ఓటరు జాబితా ప్రకటన అదే రోజున ప్రాదేశిక నియోజకవర్గాలు మరియు నీటి యాజమాన్య సంఘులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు కమిటీల ఎన్నికల ప్రకటన 20వ తేదీగా తెలిపారు. ప్రాదేశిక నియోజకవర్గాలు మరియు నీటి యాజమాన్య సంఘులు పోలింగ్ తేదీ 21 నుంచి 23 వరకుగా తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ పోలింగ్ తేది24 నుంచి 26 వరకు ప్రాజెక్టు కమిటీల పోలింగ్ తేదీ 27నుంచి 29 వరకు గా తెలిపారు.



## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎస్పీ

అనకాపల్లి, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) అనకాపల్లి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తుహిన్ సిన్హా, జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు విషయాలపై కలెక్టర్, ఎస్పీ చర్చించుకున్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మోసపూరిత వాగ్దానాలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ పార్టీకి పతనం తప్పదు

### ఎంబటి నవీన్ బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి

మంగపేట (వాయిస్ టుడే) ములుగు జిల్లా ప్రతినిధి: దేశానికి వెన్నెముక అయిన రైతులనే వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీ పాలనను ప్రజలు ఎవ్వరు నమ్మడం లేదని పూటకో మాట చెబుతూ కాలాన్ని వెల్లదీస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు ఇంకెన్నాళ్లు ప్రజలను మోసం చేయగలరని బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఎంతగానో ఎదురు చూస్తున్న రైతు భరోసా ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు.

ఈ క్రమంలో చిన్న సన్నకారు రైతులు ఆశతో ఎదురు చూసి కళ్ళు కాయలు కాస్తున్న గాని ప్రభుత్వానికి ఇంకా కనువిప్పు కలగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో 420 హామీలలో కనీసం 20 హామీలను కూడా నెరవేర్చలేని ఈ ప్రభుత్వం ముమ్మాటికి మోసపూరిత ప్రభుత్వమేనని ప్రజలందరూ ఈ విషయాన్ని క్షుణ్ణంగా గ్రహిస్తున్నారని, తెలంగాణలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పతనం తప్పదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన హామీలైన పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన గిరిజనతర రైతులపై ఫారెస్ట్ అధికారులు చేస్తున్న దాడులను అరికడతామని, అసైన్డ్ భూములపై సాగుదారులకు పూర్తి హక్కులు కల్పిస్తామని, గతంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొని బిల్లులు రాని వారికి పాత బిల్లులు ఇచ్చి అదనపు గదికి రెండు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కవులు రైతులను గుర్తించి 15వేల రూపాయలు అందిస్తామన్నారు, బీడీ చేనేత గీత కార్మికులకు 2 వేలు రూపాయల పెన్షన్ వికలాంగులకు మూడు వేల రూపాయల పింఛన్ ను అందిస్తామని, అభయ హస్తాన్ని పునరుద్ధరిస్తామని, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామని, ప్రతి ఒక్కరికి ఏడు కిలోల సన్న బియ్యంతో పాటు తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను అందిస్తామని ఇండ్లు లేని పేదలకు



సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలను ప్రధానంగా ఎస్సీ ,ఎస్టీలకు వారు కట్టుకునే ఇంటికి ఆరు లక్షల సహాయం చేస్తామని వారి ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపారు. ఏడవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న బాలికలకు సైకిళ్లు పంపిణీ చేస్తామన్నారని, అంతేకాకుండా ములుగు నియోజకవర్గంలో మండలాల వారీగా అనేక హామీలు ఇచ్చిన మంత్రి సీతక్క ఇచ్చిన ఇన్ని హామీల పై దృష్టి సారించారో ప్రజలు కూడా చూస్తున్నారని క్షుణ్ణంగా గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వ తీరును విమర్శించారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధి అమలు చేయాలని బిజెపి సోషల్ మీడియా మంగపేట ఇంచార్జ్ ఎంబటి నవీన్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.

# మహిళల శ్రమ దోపిడి చేస్తున్న మనువాదం, పెట్టుబడిదారి విధానంపై పోరాడాలి

## ఐద్వా బహిరంగసభలో బృందా కారత్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాయిస్ టుడే అక్టోబర్ 21 : మహిళల శ్రమను దోపిడీ చేస్తున్న మనువాదం, పెట్టుబడిదారీ విధానాలపై పోరాటాలు కొనసాగించాలని ఐద్వా జాతీయ సీనియర్ నాయకురాలు మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ పిలుపునిచ్చారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వారాష్ట్ర నాలుగో మహాసభల సందర్భంగా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భారీ మహిళా బహిరంగ సభలో బృందాకారత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో నడుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం త్రిశూల్ విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు.ఆ విధానాలు ఏమిటంటే ఒకటి పెట్టుబడి దారి కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలు, రెండోది మతోన్మాద భావజాలం ఇది లౌకికవాదానికి, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి పూర్తి వ్యతిరేకమైన ది.మూడవవిధానం మహిళలను తిరోగమనభావజాలం వైపు నడిపించే మనువాద సిద్ధాంతం. ఈ మూడు త్రిశూల విధానాలను అనుసరించడం ద్వారా బిజెపి ప్రభుత్వం మహిళా హక్కులపై ముప్పేట దాడి చేస్తున్నది. దేశంలో ఒక్క శాతంగా ఉన్న కార్పొరేట్ అధిపతులకు 40 శాతం సంపదను శాసిస్తున్నారని సంపద ఒక వైపే పోగుపడటం ద్వారా అసమానతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని ఇందుదుకు బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న త్రిశూల విధానాలే కారణమని బృందాకారత్ దుయ్యబట్టారు. పురుష ఆధిక్యా సమాజంలో మహిళలను తిరోగమన భావజాలం వైపు బిజెపి నడిపిస్తుందని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులు, సంపన్నులకు 40 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించిందని కానీ అదే ప్రభుత్వం దేశంలోని వితంతువులు, ఒంటరి మహిళలు అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఒక్క పైసా కూడా బడ్జెట్ కేటాయించకుండా మొండి చేయి చూపించిందని అందుకనే ఈ ప్రభుత్వం పెట్టుబడిదారుల ,కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే ప్రభుత్వముగా బృందా కారత్ పెర్కొన్నారు. దేశంలో మహిళల యొక్క శ్రమ ద్వారా అభివృద్ధి ప్రజల జీవన ప్రమాణాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు . ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి లో49 శాతం వాటాలను ప్రైవేట్ పరం చేయటానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని దీని ఫలితంగా వేలాదిమంది కార్మికులు జీవనోపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు .సింగరేణి ఓపెన్ ఉపరితలగనుల కోసం గిరిజనులు, దళితుల నుంచి పెద్ద ఎత్తున భూ సేకరణ జరుగుతుందని దీనికి సరైన నష్టపరిహారాలు అందించట్లేదని పేర్కొన్నారు. మణుగూరు ప్రాంతంలో గిరిజనుల నుంచి మూడుసార్లు సింగరేణి భూములు గుంజుకుని వారిని నిర్వాసితులు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో దళితులు ఆదివాసీలు మహిళలు ఈ దేశ పౌరులు కాదా?అని కేంద్ర ప్రభుత్వాన్ని బృందాకారత్ ప్రశ్నించారు. దేశ సంపదను, భూములను ఆదివాసీల నుంచి దళితుల నుంచి గుంజుకొని కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మహిళా వ్యతిరేకమైందని ,మహిళా హక్కులకు వ్యతిరేకమైందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులకు వెళున్న వారిలో 95 శాతం మంది మహిళలు ఉన్నారని వారు రోజుకి 3,000 కిలోల మట్టిని మోసినందుకు 250 ఇస్తున్నారని ఈ రకమైనటువంటి దోపిడీ ఆమోదించదగింది కాదని పేర్కొన్నారు. ఆన్లైన్ మస్టర్ పేరుతో తంబులు పడక వేతనాలు రావడం లేదని పేర్కొన్నారు. మోడీ చెబుతున్న డిజిటల్ ఇండియాలో ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు వచ్చే అవకాశం లేదని మరి ఇదెక్కడి డిజిటల్ ఇండియా అని బృందాకారత్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలు పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాల పోరాటాలు నిర్వహిస్తున్నారని. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని కాంగ్రెస్ హామీ ఇచ్చి నేటికీ అమలు చేయడం లేదని ఇళ్ల స్థలాలు లేని ఇల్లు లేని మహిళలందరికీ స్థలాలు పక్కా గృహాలు అందించాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి పాలనలో 65 వేల మంది మహిళలు వరకట్న హత్యలకు గురయ్యారని వీరిలో అత్యధిక మంది హిందూ మహిళలని వీరిని హత్య చేసింది కూడా హిందువులేనని పేర్కొన్నారు. హిందూ మతం కోసమే ఉన్నామని చెప్పుకునే ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులకు వరకట్న సమస్యపై పోరాడే దమ్ము ఎందుకు లేదని ప్రశ్నించారు. వరకట్న హత్యలకు గురవుతున్న వారు హిందువులు కాదా?భారతీయులుకాదా? అని ప్రశ్నించారు. మనువాద బీజేపీ విధానం మహిళల సమానత్వానికి వ్యతిరేకమైందని పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న వర్కట్ల హత్యలు అత్యాచారాలు వేధింపులపై మోడీ అమిత్ షా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్తులు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు హింసను బిజెపి మతకోణంలో ఆలోచిస్తుందని ఒక మతానికి చెందిన వారే మహిళల మీద హింసకు పాల్పడుతున్నారని ఆరోపణలు చేస్తూ మైనారిటీల మీద దాడులు చేస్తుందని విమర్శించారు. దేశంలో ప్రతి గంటకు 50 మంది మహిళలపైఏదో ఒక రూపంలో హింస జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజు 88 మంది మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని వీటన్నిటిని మత భావజాలం దృష్టితోనే బిజెపి చూస్తుందని పేర్కొన్నారు. బిజెపి పాలనలో మహిళలపై నేరాలకు 28% పెరిగాయని తెలిపారు. వీటన్నిటిని పరిశీలిస్తే బిజెపి పాలనలో మౌలిక రక్షణ ఉండదనేది అర్థమవుతుందని బృందాకా పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న వరకట్న హత్యలను హింసను సమర్థించటమేనా బీజేపీ ఆర్ఎస్ఎస్ చెప్తున్న దేశభక్తి, జాతీయవాదమని బృంధాకారత్ నిలదీశారు. దేశంలో ధరల పెరుగుదల తీవ్రస్థాయిలో ఉందని ఆహార భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. వంటగదిలో ఉల్లిగడ్డలు కొస్తే కన్నీళ్లు వచ్చేయని ఇప్పుడు మార్కెట్లో ఉల్లిగడ్డలను దూరం నుండి చూస్తేనే ఆ ధరకే కన్నీళ్ళు వస్తున్నాయని పేర్కొన్నారు. ధరల పెరుగుదల ప్రజల ఆహార భద్రతకు ప్రధానమైన సమస్యగా మారిందని దీనిపై పోరాటాలు చేయాలని పేర్కొన్నారు .కేంద్రం ధరలనియంత్రను వదిలేసి కార్పొరేట్ మార్కెట్ శక్తులపై ఆధారపడిందని దీనివల్ల ప్రజలపై ఆర్థికంగా దోపిడీ జరుగుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ ,సమానత్వంకోసం ఐద్వా పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటాలన్నీ మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలను త్రిశూల సిద్ధాంతాన్ని దేశం నుండి తరిమేయటానికి పోరాటమే మార్గమని పోరాటం తప్పకుండా విజయం సాధిస్తుందని ఆమె పేర్కొన్నారు. మోటూరి ఉదయం ,లీల సుందరయ్య, మల్లు స్వరాజ్యం చిట్యాల ఐలమ్మ ,మానికొండ సూర్యవతి వంటి త్యాగధనుల యొక్క పోరాట వారసత్వాన్ని ఐద్వా పునికి పుచ్చుకొని మనువాద భావజాలం పైన, పెట్టుబడిదారీ విధాన దోపిడీ పైన తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.

**కొత్తగూడెంలో కదం తొక్కిన మహిళ లోకం**

**భారీ ప్రదర్శన నిర్వహించిన ఐద్వా**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సందర్భంగా కొత్తగూడెం పట్నంలో పాత బస్సు డిపో నుండి సూర్యోదయ ప్యాలెస్ వరకు మహిళలు భారీ ప్రదర్శన నిర్వహించారు. వేలాదిమంది మహిళలు ఐద్వా జెండాలను చేత బూని మహిళలపై హింసారికట్టాలి,మహిళలకు సమానత్వం కల్పించాలి. చట్టసభల్లో 33% రిజర్వేషన్లు అమలు చేయాలి. ధరలు నియంత్రించాలని ,మద్యపానం నియంత్రించాలి. ప్రభుత్వ విద్యా వైద్యం పటిష్ఠంగా అమలు చేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు .ర్యాలీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే ,జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి, జాతీయ కోశాధికారి ఎస్ పుణ్యవతి, జాతీయ ఉపాధ్యక్షురాలు సుదా సుందర రామన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, అధ్యక్షురాలు అరుణ జ్యోతి, ఉపాధ్యక్షులు టి జోతి ,బుగ్గ పెట్టి సరళ, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి సీతాలక్ష్మి, ఎం జ్యోతి ,తదితరులు ర్యాలీ అగ్రభాగంలో నడిచి ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం సూర్య ప్యాలెస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు.

మహిళా ప్రదర్శనలో ఆకట్టుకున్న కళారూపాలు ఐద్వా రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో మహిళా కళారూపాలు ఆకట్టుకున్నాయి. భద్రాచలం ఆదివాసి సంస్కృతిని ప్రతిబింబించే రేలా డోలు కొయ్యల నృత్యం .అశ్వారావు పేట నుంచి వచ్చిన డప్పులనుత్యం, లక్ష్మీదేవి పల్లి మండలం నుంచి వచ్చిన కోలాట కళారూపాలు, ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. ఎర్రటి ఎండను లెక్కచేయకుండా మహిళా కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు కొత్తగూడెం పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించడంతోపాటు, ప్రదర్శనలో పాల్గొన్న వేలాదిమంది మహిళలను ఉత్సాహపరిచాయి.

### ధరల పెరుగుదల పై సమరశీల పోరాటాలు చేస్తాం

**– ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె**

నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలపై దేశవ్యాప్తంగా సమస్యల పోరాటాలు నిర్వహిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలను బలపరచాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావ లే విజ్ఞప్తి చేశారు .ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ధర ల పెరుగుదల, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు, మహిళలపై హింస వంటి కీలకమైన సమస్యలను పరిష్కారం చేయటంలో ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా ప్రజల దృష్టిని బిజెపి ,ఆర్ఎస్ఎస్ మళ్లిస్తున్నాయని విమర్శించారు. వాస్తవ సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని పేర్కొన్నారు .

# అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడడంలో ప్రాణాలను పణంగా పెట్టిన అమరవీరులకు శ్రద్ధాంజలి

## ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

ఏలూరు, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశంలో అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడడంలో ప్రాణాలను పణంగా పెట్టిన అమరవీరులకు ఏలూరు రేంజ్ ఐజీ జి వి జి అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఘనంగా నివాళులర్పించారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం,పోలీస్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు రేంజ్ ఐజి, కలెక్టర్, ఎస్పీ, ఏలూరు జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి, ఏలూరు జిల్లా జడ్జి పురుషోత్తం, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు,ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్, ఏ ఆర్ డిఎస్పీ శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కవాతుల నిర్వహించి స్మృతి పేరెండును నిర్వహించారు. అమరవీరులను స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు.ఏలూరు రేంజ్ ఐజి జీవీజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ రోజు రోజుకు పోలీస్ శాఖ లో విధులు నిర్వహించడం సవాలుగా మారుతుందని కేసులు దర్యాప్తులను ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వాటిని ఎదుర్కొంటూ అవిశ్రాంతంగా పోరాడుతూ



శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు ఎనలేని సేవలు చేస్తూ ప్రాణ త్యాగాలు చేస్తున్నారని అన్నారు. అమరవీరుల త్యాగాలను నెమరు వేసుకుంటూ వారి ఆశయ సాధనలో పోలీస్ శాఖ ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ దేశ రక్షణలో సైన్యం పాత్ర ఎంతో కీలకమైందని నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామంటే పోలీసులు తమ విధులను సమర్ధవంతంగా శక్తివంచన లేకుండా నిర్వహించడం వల్లే అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి పురుషోత్త కుమార్ మాట్లాడుతూ పోలీసులు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ తమ విధులను నిర్వర్తిస్తున్నారని అన్నారు.జిల్లా ఎస్పీ కేపీఎస్ కిషోర్ మాట్లాడుతూ పోలీసు శాఖలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పోలీసు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని వారి సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. నగరంలోని వివిధ కాలేజీల విద్యార్థులతో పోలీసు అధికారులు సిబ్బంది కలిసి నగరంలో ర్యాలీ నిర్వహించి ఫైర్ స్టేషన్ వద్ద మానవహారం నిర్వహించారు.

కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి దాత్రి రెడ్డి అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్రరావు, ఏ ఆర్ అదన ఎస్పి ఎన్ ఎస్ ఎస్ శేఖర్,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ వై.వి రమణ,ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు,డి సి ఆర్ బీ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,ఏ ఆర్ ఆర్ ఐ పవన్ కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల దినోత్సవం వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 21: పాలమూరు టౌన్ బీ పోలీస్ అమర వీరుల ను స్మరించుకుంటూ పోలీసు ఫ్లాగ్ డే ను నిర్వహించేవారు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానము నందు జరిగే స్మృతి పరేడ్ కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా జోగులాంబ జోన్ డిఐజి మాట్లాడుతూ నిధులు నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తి నిత్యం మనతో ఉంటుందని అన్నారు. అమరులైన కుటుంబాలకు పోలీసు శాఖ ఎప్పటికీ రుణపడి ఉంటుందని, వారి సంక్షేమం కోసం అన్ని విధాలా కృషి చేస్తామని డీఐజీ తెలిపారు. 30 సంవత్సరాల క జిల్లా లో మావోయిస్టుల అధికంగా ఉండేవారని పోలీసులు విధి నిర్వహణలో ఎన్నో అడ్డంకులు ఎదురైనా సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారు జిల్లా ఎస్పీ డి. జానకి,గత సంవత్సర కాలంలో దేశంలో అమరులైన 214 మంది పోలీసు అధికారులు ఉగ్రవాదులు, తీవ్రవాదులతో పోరాడి దేశ రక్షణ కోసం అమరులయ్యారని ఈ పోలీసు అమరవీరుల త్యాగాలను అనుక్షణం స్మరించుకుంటూ దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సహాయ శక్తులు ఉండాలని అన్నారు, అనంతరం అమరవీరుల స్థూపంనికి డిఐజి విశిష్ట జిల్లా కలెక్టర్ విజయెందిర బాయి, ఎస్పీ డి. జానకి, నివాళులు అర్పించారు. మహబూబ్ నగర్ జిల్లా నుండి అమరులైన కుటుబలతో డి ఐ జి , కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ కలిసి ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, జైల్ సూపరింటెండెంట్ వెకటేశం, రమణా రెడ్డి,శ్రీనివాసులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్టాల్ సెలక్షన్స్ లో సత్తా చాటిన బెల్లంపల్లి విద్యార్థులు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 21 (వాయిస్ టుడే) : సోమవారం జరిగిన అల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్టబాల్ సెలక్షన్స్ లో సత్తా చాటిన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి విద్యారుతులు 1. దాసరి డేనియల్ s/o శ్రీకాంత్, 2. గొర్ర కమల్ రాజ్ S/o బాణయ్య వీరు డిసెంబర్ లో జరగబోయే యూనివర్సిటీ పొట్టిలో పలుకొంటారు వీరిని సాఫ్టబాల్ జిల్లా ప్రధానకార్యదర్శి భాషబోయినా కిరాణకుమార్, సీనియర్ క్రీడాకారుడు ఉప్పులేటి వెంకటేష్ అభినందిచారు..



## డిఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

అనకాపల్లి, అక్టోబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): అనకాపల్లి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తుహిన్ సిన్హా, విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతి పద్ధతుల విషయమై చర్చించారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలపై దూషణలకు దిగితే ఖబడ్దార్

**బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**



మక్తల్ అక్టోబర్ 21 వైస్ టుడే ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్ల, మంత్రులు & ఎమ్మెల్యేల పట్ల ఆదివారం జరిగిన ధర్నా సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మరోసారి ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పై అనుచితంగా మాట్లాడితే సహించేది లేదు ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. సోమవారం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.గణేష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్ కుమార్, మాజీ ఎంపిపి చంద్రకాంత్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దళితులకు మూడెకరాల భూమి , ఇంటింటికి ఉద్యోగం , నిరుద్యోగ భృతి , డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులపై హామీలు ఇచ్చి 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను అమాయకులను చేస్తూ గద్దెనెక్కి రాష్ట్రాన్ని అప్పుల కూపికి తీసుకుపోయినటువంటి ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వంలో నిరంకుశ వైఖరి, నిరంకుశ పాలనతో కెసిఆర్ నిర్ణయాలతో మంత్రులు ఎమ్మెల్యేలకు అపాయింట్మెంట్ ఇవ్వని చరిత్ర బిఆర్ఎస్ పాలనదని అన్నారు. ముఖ్యమంత్రి వైఖరి, తానే రాజు తానే మంత్రి అన్నట్టుగా తాను చెప్పిందే శాసనం అన్నట్టుగా కెసిఆర్ తీరు ఉండేది, కనీసం ప్రెస్ మీట్ లో కూడా విలేకరులకు గౌరవం లేకుండా అనేక సందర్భాల్లో అవమానకర రీతిలో మాట్లాడిన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దని అన్నారు. గత దశాబ్ద కాలం పాటు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మక్తల్ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే అసమర్థత పాలన వల్ల మక్తల్ అభివృద్ధి శూన్యముగా మారింది, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు మద్దతు పలికిన కెసిఆర్ ప్రభుత్వము నేడు రైతుల పట్ల నటన ప్రేమ వలకపోయడం రైతు సోదరులు గమనిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించేంతస్థాయి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్థాయి కాదన్నారు. మక్తల్ నియోజకవర్గం ప్రజలు 3సార్లు అవకాశం ఇచ్చిన పరిపాలన చేతకాక అసెంబ్లీలో ఒక్కసారి కూడా మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి గురించి మాట్లాడని అసమర్థత ఎమ్మెల్యే మీరు, ప్రజల మనలను పొంది మక్తల్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి ప్రస్తుత మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్నటువంటి విజన్ గత 9నెలల్లో కాలంలోనే మక్తల్ నియోజకవర్గం తీసుకొచ్చినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క సారి చూడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వేద మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ ,విగ్నేశ్వర్ రెడ్డి,నాయకులు కోళ్ళ వెంకటేష్,నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వర్ధన్ రెడ్డి, శరణప్ప , బి.శంషోద్దీన్ ,ఖుర్షీద్, కావలి తాయప్ప ,మందుల నరేందర్ ,కట్ట వెంకటేష్,కావలి ఆంజనేయులు, మిష్కిన్ నాగరాజు,చిన్న చెన్నయ్య గౌడ్ ,వల్లంపల్లి లక్ష్మణ్, గోలపల్లి నారాయణ పాల్గొన్నారు.